హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ



హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ వారితో బుధవారం సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ సమావేశమయ్యారు. సీతాఫలమండిలోని కుట్టి వెల్లోడి హాస్పిటల్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సక్కుబాయి ఆధ్వర్యంలో జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడారు. కుట్టి వెల్లోడి, చిలకలగూడలోని యూసీహెచ్‌సీ హాస్పిటల్ అభివృద్ధి పనుల గురించి వాటికి కావాల్సిన పరికరాల గురించి చర్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, పాని, సూపర్వైజర్ విజయ రాణి, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1

హైదరాబాద్

గురువారం 16 మార్చి 2023

డిప్యూటీ మేయర్‌తో యూనియన్ నాయకుల భేటీ

నవతెలంగాణ-ఓయూ



స్వచ్ఛ గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సభ్యులు నగర డిప్యూటీ మేయర్ శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలను తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో యూనియన్ ఆఫీస్ కోసం ప్రత్యేక రూంను కేటాయించాలని కోరారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మాట్లాడి యూనియన్ ఆఫీస్ ఏర్పాటుకు సహకరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బండారి యాదగిరి, సభ్యులు నాగేష్, కర్ణం గోపి, సభ్యులు పాల్గొన్నారు.

మొదటి రోజు ప్రశాంతం

- మొదలైన ఇంటర్ పరీక్షలు
- హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో 4,596 మందికి పైగా విద్యార్థుల గైర్హాజరు
- చివరి నిమిషంలో విద్యార్థుల ఉరుకులు పరుగులు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్
- నేడు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. హైదరాబాద్ జిల్లాలో మొదటి పరీక్షకు 3091 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్షల సమయం కావడంతో నగరంలో అక్కడక్కడ ట్రాఫిక్ జామ్‌లు కావడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవడంలో కొంత గందగోళానికి గురయ్యారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించినప్పటికీ.. అక్కడక్కడ విద్యార్థులు రోడ్లపై ఉరుకులు పరుగులు తీస్తూ కనిపించారు. 9 గంటల తర్వాత వచ్చిన విద్యార్థులను కొన్ని కేంద్రాల్లో అనుమతించకపోవడంతో వారు వెనుతిరిగారు. ఇక నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్‌తో పాటు హైపవర్ కమిటీలు ఆకస్మికంగా తనిఖీలు చేశాయి. తొలి రోజు ఎలాంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపియింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోలేదనీ, ప్రశాంతంగా జరిగినట్టు సంబంధిత అధికారులు ప్రకటించారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు షెడ్యూలు ప్రకారం నేడు జరగనున్నాయి.

షెడ్యూల్ ప్రకారమే సెకండియర్ పరీక్ష

హైదరాబాద్ జిల్లాలో తొలిరోజు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే జరగనున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న తెలిపారు. విద్యార్థులు నిర్దేశిత సమయానికి గంట ముందే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వచ్చిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరని తెలిపారు. పరీక్షల నిర్వహణకుగాను జిల్లా వ్యాప్తంగా 233 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

హైదరాబాద్, మేడ్చల్‌లో 4596 మంది గైర్హాజరు

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 84,253 మంది ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 81,162 మంది హాజరయ్యారు. ఇందులో జనరల్ 79,723 ఉండగా.. అందులో 76,880 మంది హాజరు కాగా, 2843 గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సుకు సంబంధించి 4,530 మంది విద్యార్థులకు గాను 4,282 మంది హాజరు కాగా.. 248 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా తొలిరోజు 3091 మంది గైర్హాజరయ్యారు. ఇకపోతే కొన్ని చోట్ల ఉదయం 8.45 తర్వాత వచ్చిన విద్యార్థులను మొదటి తప్పిదంగా హెచ్చరించి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఆయా సెంటర్ల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో విద్యార్థులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం జనరల్ విద్యార్థులు 64,301 మందికిగాను 62,892 మంది హజరు కాగా.. 1409 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సుకు సంబంధించి 1,452 మంది విద్యార్థులకు గాను, 1,356 మంది హాజరు కాగా, 96 మంది గైర్హాజరయ్యారు.

పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

హైదరాబాద్ జిల్లా పరిధిలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్, ఎనిమిది సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు హైపవర్ కమిటీ, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయగా.. ఆయా బృందాలు పరీక్షల నిర్వహణపై తనిఖీలు చేశారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులను నియమించారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పలు పరీక్షా కేంద్రాలను బుధవారం సందర్శించారు. రత్న కాలేజీ, పేజ్ కాలేజీ, కేశవ్ మెమోరియల్, ప్రగతి మహావిద్యాలయ కాలేజీల్లో పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంబడి ఇంటర్ విద్యాధికారి ఒడ్డెన్న, ఇతర అధికారులు ఉన్నారు. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో డీఐఈవో కిషన్ పర్యవేక్షించారు.

బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించి మద్యం ఉత్పత్తులను నిలిపేయాలి

- మానవ హక్కుల వేదిక నాయకులు జీవన్ కుమార్



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణలో బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని మానవ హక్కుల వేదిక నాయకులు జీవన్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాటాల వారోత్సవాల సభను బుధవారం బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జీవన్ కుమార్, ప్రజా గాయకురాలు విమలక్క, తెలంగాణ రైతు కూలీ పోరాట సంఘం నాయకులు కొమురయ్య తదితరులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్ కుమార్ మాట్లాడుతూ బీడీ కార్మికులకు కనీస వేతనాలు అందించి అర్హులైన వారందరికీ జీవనభృతి చెల్లించాలన్నారు. దేశవ్యాప్తంగా మద్యపానాన్ని నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రముఖ గాయని విమలక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకవైపు విద్యాసంస్థల్లో బలవన్మరణాలు మరోవైపు అవినీతి వ్యవస్థల్లో జరుగుతున్న ఉద్యోగరహిత పరీక్ష పత్రాల లీకేజీ లక్షలాదిమంది జీవితాలతో చెలగాటమాడినట్లే అన్నారు. పీఓడబ్ల్యూ స్త్రీ విముక్తి కన్వీనర్ ఏ పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అరుణోదయ నాయకులు రాకేష్, శ్రామిక శక్తి తెలంగాణ వీడియో వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజేశ్వరి, పీడీఎస్‌యూ విజంభన నాయకులు అల్లూరి విజయ్, అరుణోదయ నగర అధ్యక్షులు పోతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జూలో రాయల్ బెంగాల్ టైగర్ దత్తత

నవతెలంగాణ-హైదరాబాద్





నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రాయల్ బెంగాల్ టైగర్‌ని ఐదేండ్ల చిన్నారి రియా కాళహస్తి తన 5వ పుట్టిన రోజు సందర్భంగా దత్తత తీసుకున్నారు. రియా పుట్టినరోజు సందర్భంగా తల్లి తండ్రులు డాక్టర్ ప్రత్యూష, దిలీప్ జూను సందర్శించారు. జూను చుట్టేస్తూ జూలోని రాయల్ బెంగాల్ టైగర్‌ని 3 నెలల 20 రోజుల పాటు అయ్యే ఖర్చు రూ.30 వేలు ఆన్ లైన్ తో జూ క్యూరేటర్ ఎస్ రాజశేఖర్‌కు చెల్లించారు. ఈ సందర్భంగా క్యూరేటర్ ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని జంతువులను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చినందుకు రియా కాళహస్తికి, ఆమె తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. జంతుపక్షాదుల పట్ల ఉన్న ప్రేమను బట్టి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రియా కాళహస్తి, ఆమె తల్లిదండ్రులు జూని చుట్టివచ్చి జూ నిర్వహణ, పరిశుభ్రతను చూసి ప్రశంసించారు.

యూనిఫామ్ కుట్టే కార్మికులకు కూలీ రేట్లు పెంచాలి

నవతెలంగాణ-అంబర్‌పేట



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్స్ యూనిఫామ్ కుట్టే కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ టైలర్స్ జేఏసీ ప్రతినిధులు విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ పెరిగిన ధరల వల్ల తమకు ఒక్క యూనిఫాంకు ప్రభుత్వం ఇచ్చే రూ.50 సరిపోవడం లేదనీ, కనీసం రూ.100 ఇవ్వాలని కోరారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్లకు కలర్ సైతం మార్పు చేయడంతో తమకు పనిభారం పెరిగిందన్నారు. యూనిఫామ్ కుట్టే దారంతో పాటు రవాణా, లేబర్ చార్జీలు పెరగడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2022-2023 విద్యా సంవత్సరానికి సకాలంలో యూనిఫామ్ కుట్టి అన్ని ప్రభుత్వ స్కూల్స్ సకాలంలో పంపిణీ చేసిన తమకు ఇప్పటివరకు బకాయి డబ్బులు రాలేవనీ, తక్షణమే వాటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత విద్యా సంవత్సరంలో రావాల్సిన రూ.26 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ స్కూల్ యూనిఫామ్ టైలర్స్ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది టైలర్లు ఈ పనిపై ఆధారపడి పని చేస్తున్నామని వారు తెలిపారు. తాము అప్పులు చేసి పిల్లలకు యూనిఫామ్ లు కుట్టామని వారు పేర్కొన్నారు. 2014 నుంచి ఒక్కో జత కుట్టడానికి రూ.50 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. పదేండ్లుగా అదే కూలికి యూనిఫామ్ లు కుడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ నూతన విద్యా సంవత్సరం నుంచి కార్పొరేట్ విద్యాసంస్థల తరహాలో యూనిఫామ్ ప్యాట్రన్ మార్చి కుట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని కానీ కూలిన మాత్రం పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక్కో జతకు రూ.100 చెల్లించాలని వారు కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.26 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేసి తమను ఆదుకోవాలని వారు వేడుకున్నారు. ఈ సమావేశంలో రమేష్, బి.కల్పన, రాజేశ్వరి, నర్సింగారావు, వెంకట్ రెడ్డి, నిరంజన్, వెంకటేష్, కరుణాకర్, కనకరాజు, అర్చన, వెంకటయ్య, కాశినాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరుస ఆందోళనలతో పోలీసుల అప్రమత్తం

- భారీ బందోబస్తు, పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ విధింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతోంది. రోజురోజుయిజూ టీఎస్‌పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారం మరిన్ని కొత్త మలుపులు తిరుగుతోంది. దాంతో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పింస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం పలువురు విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు టీఎస్‌పీఎస్సీ ముట్టడించేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. బుధవారం సైతం ఎస్ఎఫ్ఐ నాయకులు టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. బుధవారం టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు చలో రాజభవన్ ముట్టడికి ప్రయత్నించారు. నగరంలో జరుగుతున్న వరుస ఆందోళనలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. టీఎస్‌పీఎస్సీ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తులను ఏర్పాటు చేశారు. రాజ్‌భవన్, ప్రగతీభవన్‌తోపాటు నాంపల్లి పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ర్యాలీలు, ధర్నాలకు అనుమతులను నిరాకరించారు. టీఎస్‌పీఎస్సీ పరిసర ప్రాంతాల్లో ఐదుగురికి మించి గుమిగూడడాన్ని నిషేధించారు. పలు ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసిన పోలీసులు, అటువైపు వచ్చిన వారిపై నిఘా నుంచారు. ఎవరైనా ఆందోళన చేసేందుకు వచ్చినట్టు అనుమానం కలిగితే చాలు వారి వివరాలను సేకరించి వదిలేస్తున్నారు.

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఒంటరిగా ఉన్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం నాగమణి అనే గృహిణి కుందన్‌బాగ్‌లోని కేపీ అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. తన ఫ్లాట్‌లో ఇంటీరియర్ పనులు చేయించుకుంటున్న నాగమణిని అదే అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న మయాంక్ అనే వ్యక్తి తన అనుమతి లేకుండా పనులు చేస్తారని బెదిరించడంతో తాను అపార్ట్‌మెంట్ స్థల యజమానిని అని ఇక్కడ ఏం చేయాలన్న తన అనుమతి తీసుకోవడంతో పాటు తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో తన భర్త రాగానే మాట్లాడాలని నాగమణి మయాంక్‌కు సూచించింది. ఇవేవి పట్టని మయాంక్ నిత్యం నాగమణి నివాసానికి వచ్చి న్యూసెన్స్‌కు పాల్పడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. రెండు రోజుల క్రితం నాగమణి భర్త ఇంట్లో లేని సమయంలో ఫ్లాట్ వద్దకు వచ్చిన మయాంక్ ఇష్టారీతిన దూషించడంతో పాటు నాగమణి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీనికి తోడు తాను చెప్పినట్టు వినకపోతే నీ ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. దీంతో నాగమణి జరిగిన విషయాన్ని తన భర్త అభినయ్‌కు చెప్పింది. జరిగిన విషయాన్ని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మయాంక్‌పై ఐపీసీ సెక్షన్ 354, 506 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహుజన రాజ్యం స్థాపించాలి : పిడమర్తి రవి



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో బహుజన రాజ్యం రావాలంటే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మందకృష్ణ మాదిగ, విశారదన్ మహారాజ్ ఏకమై బహుజన రాజ్యం స్థాపించాలనీ, అందుకు రాష్ట్రంలో అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. కాన్సిరాం 89వ జయంతి పురస్కరించుకుని బుధవారం ఓయూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లైబ్రరీలో గల ఐసిఎస్ఎస్ఆర్ హాల్‌లో బీఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుజన రాజకీయ చైతన్య సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పిడమర్తి మాట్లాడుతూ "బహుజన రాజ్యాధికార పితామహులు, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ ఆశయాన్ని కొనసాగించాలంటే రాష్ట్రంలో ప్రవీణ్ కుమార్, మందకృష్ణ, విశారదన్ మహారాజ్ ఏకమై బహుజన రాజ్యాన్నిలి స్థాపించాలనీ, అందుకు తగిన ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవాలనీ, లేదంటే అందరూ ఐక్యవేదికతో మాన్య కాన్షీరామ్ స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీలో పనిచేసి బహుజన రాజ్యం స్థాపించవచ్చు అన్నారు. ఈ దేశంలో బహుజనులకు జాతీయ పార్టీ అందించిన మహాయోధుడు మాన్య శ్రీకాంత్ అనీ, అతనికి నిజమైన నివాళి అర్పించడం అంటే రాష్ట్రంలో ఎన్నో అద్భుతమైన ఉద్యమాలు చేస్తున్న ఈ ముగ్గురు నాయకులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రంలో బ్లూ మార్చ్ నిర్వహిస్తామనీ, మే నెలలో ఈ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామనీ, ఏప్రిల్ మొదటి వారంలో పార్లమెంటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలనీ, ఎస్సీల రిజర్వేషన్ పెంచాలనీ, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని చలో ఢిల్లీ చేపడుతామని తెలిపారు. సూర్యాపేట జిల్లాకు చెందిన కొండమీది గోవిందరావు మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు భవిష్యత్తులో అన్ని కులాలను కలుపుకుని ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాద వెంకట్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పద్ధతి శ్రీకృష్ణ, తెలంగాణ దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగులయ్య, రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వడ్డె ఎల్లన్న, జోగారావు, జెర్రిపోతుల సాయన్న, రాష్ట్ర నాయకులు మొగిలిగిద్ద ప్రసాద్, జోగు నరేందర్, బెజయవాడ శ్రవణ్, నాగేశ్వర రావు, సాంబశివుడు, రాజారా ప్రకాష్, పెద్దరాజు, మీసాల మహేష్, నక్క మహేష్, ఆర్. నాగరాజు, బొట్టు శీను, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి సుజాతకు 'విశిష్ట సేవా పురస్కారం'

నవతెలంగాణ-సిటీబ్యూరో



తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకుని అఖిల భారత శాలివాహన సంఘం వారు మొదటిసారి రెండు తెలుగు రాష్ట్రాల్లో సాహిత్యం, కళా, క్రీడా, సామాజిక, రాజకీయ, సేవా, ఉద్యోగ, కులవృత్తి రంగాల్లో ప్రతిభ కనబరిచిన శాలివాహన మహిళలకు "విశిష్ట వనితా పురస్కారం" అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ మేరకు సాహితీ రంగంలో కృషి చేసినందుకుగాను సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రముఖ కవయిత్రి నాంపల్లి సుజాతకు 'విశిష్ట వనితా పురస్కారం' ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మొల్ల రామాయణ విశేషాలు, వారి జీవిత చరిత్రని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆధారంగా కండ్ల ముందు ఉంచారు. మొల్లమాంబపై గీతాలాపనలు, గేయాలు శ్లోకాలు, కవిత్వ పఠనం, ప్రముఖుల సందేశాలు, ఎస్పీ కేజీవీ సరిత ఆకట్టుకునే స్పీచ్ ఇచ్చారు. చిన్నారి నాగశ్రీ ప్రవల్లిక భరతనాట్యం, వీర కృష్ణ పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు, ఎస్పీ కేజీవీ సరిత, మోటివేషనల్ స్పీకర్, ఐలాపురం రాజా, మొల్లమాంబ విరచిత రమాయణ తాళపత్ర గ్రంథాలపై పరిశోధన చేసిన మున్నెల్లి శివశంకర్, మొల్లమాంబ విగ్రహాన్ని అద్భుతంగా, జీవకళ ఉట్టిపడేట్టు రూపుదిద్దిన ప్రఖ్యాత శిల్పి రాజకుమార్ వడయార్, కర్ణాటక శాసనసభ సెక్రెటరీ నిర్మల లాంటి ఎందరో మహానుభావులు, శాలివాహన ప్రముఖుల ఈ మధ్య అఖిలభారత శాలివాహన సంఘం కార్యదర్శి ఇటికాల వీరయ్య ప్రజాపతి నేతృత్వంలో జరిగింది.

'ఫ్రీడమ్' రైస్ బ్రాన్ ఆయిల్‌తో ఆరోగ్యం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్‌ఆయిల్స్ తమ నూతన ప్రచారాన్ని ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌పై ప్రారంభించింది. ఈ ప్రచారం ద్వారా వినియోగదారులకు రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి వెల్లడించ నుంది. రైస్ బ్రాన్ ఆయిల్ ప్రయోజనాలను తెలుపుతూ ప్రారంభించిన ఫ్రీడమ్ ఆయిల్ నాలెడ్జ్ సిరీస్‌కు ఇది కొనసాగింపు. ఈ నూతన ప్రచారం ద్వారా అత్యధిక స్థాయిలో కొలెస్ట్రాల్ ఉండటం వల్ల కలిగే ప్రమాదాలు, దాన్ని నియంత్రించేందుకు తమ రోజువారీ వంటలో రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు వెల్లడించనున్నారు. ఈ ప్రచారంలో భాగంగా ఓ వీడియోను సైతం విడుదల చేశారు. సుప్రసిద్ధ న్యూట్రిషియనిస్ట్ డాక్టర్ మతీన్ అన్సార్ (పీహెచ్‌డీ, న్యూట్రిషియనిస్ట్) ప్రజలకు సమతుల ఆహారం తినాల్సిందిగా సూచిస్తూనే, క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాల్సిన ఆవశ్యకత, ఆరోగ్యవంతమైన ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ వంటి నూనెలను ప్రతి రోజూ వంటలో వినియోగించడం ద్వారా ఆరోగ్యంగా జీవించడం గురించి వెల్లడించారు. ఈ ప్రచారాన్ని సోషల్, డిజిటల్, ఎలక్ట్రానిక్, ప్రింట్ ప్లాట్‌ఫామ్స్‌పై చేయనున్నారు. ఇది ఇప్పటికే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై ఒక మిలియన్‌కు పైగావ్యూస్‌ను సాధించింది. ఫ్రీడమ్ ఆయిల్ నాలెడ్జ్ సిరీస్ ప్రచారాల్లో భాగంగా, గతంలో రూపొందించిన యానిమేటెడ్ చిత్రంలో ఫ్రీడమ్ రైస్ బ్రాన్‌ఆయిల్‌లో 10000ం పీపీఎం ఒరైజనాల్, టోకోఫెరాల్, టోకోట్రైనాల్స్ వంటివి ఉన్నాయనీ, అవి సహజసిద్ధమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పని చేయడంతో పాటు చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గించ డంలో సహాయపడటంతో పాటు చక్కటి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) నిర్వహించ డంలోనూ తోడ్పడుతుందని వివరించారు. ఈ నూతన ప్రచారంలో సుప్రసిద్ధ డైటీషియన్, గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు. ఈ ప్రచారాన్ని, సరళంగానే అయినప్పటికీ ప్రభావవంతమైన రీతిలో నిపుణుల చేత నిర్వహించడంతో పాటు తమ రోజువారీ కుకింగ్‌లో ఫ్రీడమ్ రైస్‌బ్రాన్ ఆయిల్ వినియోగం గురించి ప్రజలను ప్రోత్సహిస్తారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ ఫ్రీడమ్ ఆయిల్ నాలెడ్జ్ సిరీస్‌లో భాగంగా తాము లక్షిత ప్రచారాలను నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నాం అని తెలిపారు. వీటి ద్వారా వినియోగదారులకు వంట నూనెల ఆరోగ్య ప్రయోజాలను సైతం వెల్లడి స్తున్నాం అని తెలిపారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్‌ఆయిల్‌పై ఈ నూతన ప్రచారంను ఆరోగ్యవంతమైన జీవనంపై ఓ నిపుణురాలు డాక్టర్ మతీన్ అన్సార్ (పీహెచ్‌డీ న్యూట్రిషి యనిస్ట్) చెప్పే అంశాలను చూపాం. ఆరోగ్యవంతమైన జీవనశైలి అనుసరించాల్సిన ఆవశ్యకత, సమతుల ఆహారం తినాల్సిన అవసరం, ఆరోగ్య వంతమైన నూనె అయిన రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఆహారం వండుకో వడం గురించి వెల్లడించారు. ఫ్రీడమ్ ఫిజికల్లీ రిఫైండ్ రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఒరైజ నాల్ చక్కటి పరిమా ణంలో ఉంది. అంటే 10000ంపీపీఎం ఉంది. దీంతో మేం ప్రజలను ఫ్రీడమ్‌కు మారాల్సిందిగా ఆహ్వా నిస్తున్నాం. ఛేంజ్ ఫర్ ద బెటర్, రైస్ బ్రాన్ ఆయిల్‌తో ఆరోగ్యంగా ఉండాల్సిందిగా వెల్లడిస్తున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ సొంత ప్రయోజనాలకే లీకేజీలు

నవతెలంగాణ-అడిక్‌మెట్



గత, ప్రస్తుత ఉన్నత ఉద్యోగ పోస్టులైన గ్రూప్ -1, ఏఈ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నోటిఫికేషన్లు తమ సొంత ప్రయోజనాలకే ప్రభుత్వమే లీకేజీలు చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం టీఎస్పీఎస్సీ పరీక్షా పత్రాల లీకేజీ పై విద్యానగర్ బీసీ భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యానారాయణ, యువజన సంఘం అధ్యక్షుడు నీలా వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీలో అవకతవకలు తమ కార్యాలయం నుండి జరిగావని సాక్షాత్తు టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి ధృవీకరించిన నేపథ్యంలో ఆయన రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ 9వ ఏండ్లలలో 66 వేల పోస్టులకు అనుమతించి, అందులోనూ ఉన్నత ఉద్యో గ పోస్టులను తమ వారికే వచ్చే విధంగా పరిమిత లీకేజీ లకు అనుమతించగా ఆ ప్రయత్నం వికటించి బహిర్గత మైందని ఆరోపించారు. ఇది సంచలన వివాదాస్పద కాగానే సంబంధిం కార్యాలయానికి మాత్రమే పరిమితం చేస్తూ 'స్కాం' ప్రభావం తమపై పడకుండా విఫలయత్నం చేస్తుందని తెలిపారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ప్రత్యక్ష దోషులు, మూల దోషులను విచారణ జరిపి శిక్షించాలని కోరారు. ఈ నేపథ్యంలో నియమకాలు నిరవ ధిక వాయిదా పడకుండా తగు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ ముదిరాజ్, నందగోపాల్, రాజ్ కుమార్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఏడో తరగతి నుంచి పీజి అర్హత గల వారందరికీ ఉద్యోగావకాశం

నవతెలంగాణ - కూకట్‌పల్లి

జాబ్ మేళాకు సంబంధించిన కరపత్ర ఆవిష్కరణలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కృష్ణారావు ఏప్రిల్ 2వ తేదీన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి మెట్రో ట్రక్ పార్క్ వద్ద జరగబోవు మెగా జాబ్ మేళాకు సంబంధించి కరపత్రాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లిలో జరగబోవు ఈ మెగా జాబ్ మేళాలో దాదాపు 108 కంపెనీలు పాల్గొంటాయని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఏడవ తరగతి నుంచి పీజీ, ఇంజినీరింగ్, టెక్నికల్, నాన్ టెక్నికల్ ఎవరైనా అర్హత బట్టి అందరికీ ఉద్యోగాలు లభించే చక్కని అవకాశం ఉందని అన్నారు. కరపత్రంలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, యూత్ ప్రెసిడెంట్ సాయి శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షుడు కిరణ్ పుచ్చకాయల పాల్గొన్నారు.

ఉచిత 'కంటి వెలుగు' ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మునిసిపల్ పరిధిలోని బహదూర్‌పల్లిలోని 14వ వార్డులోని డబుల్ బెడ్ రూమ్ నందు నిర్వహించిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంను దుండిగల్ వైస్ చైర్మెన్ తుడుము పద్మారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులని, కంటి పరీక్షలకు వెళ్ళేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ తీసుకువెళ్లాలని కోరారు. కంటి వెలుగు కేంద్రాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు సంబంధిత వైద్య సిబ్బంది పరీక్షలు చేస్తారని, అనంతరం పూర్తి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తారని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ రావు, కౌన్సిలర్ ఎలుగారి సత్యనారాయణ, రెవిన్యూ ఆఫీసర్ బి.శ్రీహరి రాజు, ఆరోగ్య వైద్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త**
- **రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్.చౌహాన్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆధునిక సాంకేతిక యుగంలో వివిధ రకాల అవసరాలకు వివిధ రకాల సాంకేతిక పరికరాలు ఉపయోగించడం జరుగుతోందని, వాటి వల్ల పలు రకాల మార్గాలలో జరిగే నేరాల వల్ల ఎంతో మంది బాధితులు నష్టపోతున్నారని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. బుధవారం రాచకొండ పోలీసులు, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురునానక్ విద్యా సంస్థలలో సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచితుల వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని రాచకొండ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ యువతకు సూచించారు. డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల వివరాలను సురక్షితంగా ఉంచుకోవాలని, సరైన సైబర్ సెక్యూరిటీ లేని ప్రదేశాల్లో అటువంటి కార్డులు వీలైనంత వరకు ఉపయోగించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లాటరీలో డబ్బు గెలుచుకున్నారని వచ్చే మోసపూరిత, ఫోన్ కాల్స్ మరియు మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచితులతో సోషల్ మీడియా స్నేహాలకు దూరంగా ఉండాలని, తమ వ్యక్తిగత వివరాలను, ఫోటోలను సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యువతకు సూచించారు. అంతర్జాలంలో ఎటువంటి వేధింపులు ఎదురైనా తక్షణమే



పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1930 ద్వారా సైబర్ నేరాల మీద ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అనురాధ, శ్రీ బాల దేవి, శ్రీనివాస్, ఏసీపీలు ఉమా మహేశ్వర రావు, వెంకటేశం, ఎండ్ నౌ ఫౌండేషన్ స్థాపకుడు అనిల్ రాచమల్ల, గగన్ దీప్ కోహ్లి, సావిత్రితోపాటు తదితరులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ- కూకట్‌పల్లి

కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి శ్మశానవాటికల అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి ఎల్లమ్మబండ ముస్లిం శ్మశాన వాటిక కమిటీ ఆధ్వర్యంలో వేస్తున్న బోర్‌వెల్ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ పరిధిలోని ముస్లిం, హిందూ, క్రిస్టియన్ శ్మశానవాటికలను కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని, ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధికి అదనంగా కోటి రూపాయల నిధులకుగాను ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. త్వరలో నిధులు మంజూరు చేయించి శ్మశానవాటిక అభివృద్ధి పనులలో భాగంగా మిగిలిన పనులను పూర్తిచేస్తామని అన్నారు. శ్మశానవాటిక ప్రహరి, వాకింగ్ ట్రాక్, ఉద్యానవనం, శ్మశాన వాటికలో మొక్కలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డివిజన్‌లో కులమతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం శ్మశానవాటిక కమిటీ సలహాదారులు ఎండి.ఇస్మాయిల్, షబ్బీర్, ఖాజా, ఎం.ఏ.కరీమ్, అధ్యక్షుడు ఎంఏ. సమ్మద్, ప్రధాన కార్యదర్శి షౌకత్ అలీ, మున్నా, కమిటీ సభ్యులు షేక్ గౌస్, మొహమ్మద్ గౌస్, షేక్ ఖాజా, మొహమ్మద్



సలీమ్, షకీల్ మున్నా, అఫ్జల్ హుస్సేన్, షేక్ హియాజ్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు అందేలా టీయూడబ్ల్యూజే ప్రత్యేక చర్యలు

ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్‌పల్లి టీయూడబ్ల్యూజే (143) నూతన కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా బుధవారం టీయూడబ్ల్యూజే వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లంనారాయణను నూతన కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని లకడీకాపూల్‌లో గల ప్రెస్ అకాడమీ కార్యాలయంలో, అల్లంనారాయణతోపాటు టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్‌లను కలిసి శాలువాతో సత్కరించి పూలబోకే అందజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అల్లం నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా 2005 సంవత్సరంలో రాజేంద్రనగర్ డివిజన్ గంధంగూడలో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు ఇప్పుడు చెల్లుబాటు కావని, స్థలాల్లో ఇల్లు కట్టుకోవడానికి అనుమతించడంలేదని జర్నలిస్ట్ ప్రతినిధులు అల్లంనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ ప్రాంతంలో ఉన్న స్థలాల విషయంలో కొంతమంది వివాదాస్పదంగా మార్చేస్తూ జర్నలిస్టులకు దక్కకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తన దృష్టిలో ఉందని, ఉద్యమ సమయంలో కూడా స్థలాలను సందర్శించి కోర్టులో కేసులు వేసిన వారితో మాట్లాడిన విషయాన్ని అల్లం నారాయణ గుర్తుచేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందు నుండి టీయూడబ్ల్యూజే కృషి చేస్తూ వస్తుందన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇంటి స్థలం, అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు సౌకర్యం



కల్పించాలన్నదే టీయూడబ్ల్యూజే మొదటి ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే అన్ని జిల్లాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించడానికి ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియను పూర్తిచేయడం జరిగిందని స్పష్టం చేశారు. నగరంలోనే స్థలాలు ఇప్పించడం ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నట్లు మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ టీయూడబ్ల్యూజే బృందానికి హామీ ఇచ్చారు.

కూకట్‌పల్లి సమస్యపై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌లతో సమావేశమై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ మారుతి సాగర్, రాష్ట్ర నాయకులు ఆర్కే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి శాఖ అధ్యక్షులు చేగూరు మహేందర్, ప్రధాన కార్యదర్శి లోకల్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి భాస్కరాచారి, సీనియర్ నాయకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ బండలో ఓమ్ని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ - కూకట్‌పల్లి


ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, శివమ్మ కాలనీలో ఓమ్ని హాస్పిటల్ ఆధ్వర్యంలో, హాస్పిటల్స్ సీఓఓ మంజునాథ్ పర్యవేక్షణలో శివమ్మ కాలనీ అధ్యక్షుడు మోతే నరసింహులు సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్ పల్స్ రేట్ తదితర ఆరోగ్య పరీక్షలు డాక్టర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో చేసి అవసరమైన వారికి మందులు రాసి ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచన మేరకు తగిన మందులు వాడాలని అన్నారు. పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని ప్రజలకు తమ ఆరోగ్యంపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కుమార్, కోఆర్డినేటర్ సురేంద్ర, ఓమ్ని హాస్పిటల్ సిబ్బంది, శివమ్మ కాలనీ అధ్యక్షుడు మోతే నరసింహులు, ఈశ్వర్, పుట్ట మోహన్, ఆటో కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

22వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద 'ప్రగతి యాత్ర'...

కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్, వాణి నగర్, ఇంద్రసింగ్ నగర్‌లలో పాదయాత్ర

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలో "ప్రగతి యాత్ర"లో భాగంగా 22వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి వెంకటేశ్వర నగర్, వాణి నగర్, ఇంద్రసింగ్ నగర్‌లలో ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తూ ఆయా కాలనీలలో దాదాపు పూర్తి చేసిన అన్ని సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులు పరిశీలించారు. కాగా వర్షపు నీటి నాలా నిర్మాణానికి చొరవ చూపాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే పూర్తి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మాణం కొత్త కరెంట్ కేబుల్ ఏర్పాట్లు వంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు చర్యలు తీసుకోని పరిష్కరిస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తన



దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారంలో ఎల్లవేళలా ముందుంటానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేశ్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ సెక్రెటరీ సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, కాలనీ అధ్యక్షులు నాగదీప్ గౌడ్, మధుకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేశం, భగవాన్ రెడ్డి, మనోహర్ కుమార్, చందు, ఇమ్మడి నరసింహ, మహేష్, విజయ్, వెంకటేష్, సుబ్బన్న ,శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కేశవరెడ్డి, సంపత్, జ్యోతి రెడ్డి, పట్టాభి ,విష్ణు, సురేందర్ రెడ్డి, రమణమూర్తి ,ప్రభాకర్ ,సదానంద గౌడ్ పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించిన పలువురిపై కేసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించిన పలువురిపై బేగంబజార్ పోలీసులు కేసులు నమోదు చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం పలువురు విద్యార్థులు, వివిధ సంఘాలు టీఎస్‌పీఎస్సీ ముట్టడిం చేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఏ.బానుప్రకాష్‌తోపాటు మరో ఆరుగురిపై వివిధ సెక్షన్ల కింద నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసిన బేగంబజార్ పోలీసులు వారిని అరెస్టు చేశారు.

నూతన పైప్ లైన్ పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలలో మంచినీటి సరఫరా మెరుగుకై చేపట్టిన నూతన పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్ పర్యవేక్షించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ మంచినీటి సరఫరా శాశ్వత పరిష్కారానికి చేపట్టిన పైప్ లైన్ పనుల నాణ్యతా ప్రమాణాలు పరిశీలించిన ఆయన ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. వాటర్ వర్క్స్ ఏఈ వేణు గోపాల్, శానిటరీ సూపర్వైజర్ మోహన్, కాలనీ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డును అందుకున్న అనురాధరెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మనం ఫౌండేషన్ (ప్రొద్దుటూరు, కడప) వారు శక్తి మహిళా మండలి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షురాలు కె.అనురాధరెడ్డిని ఇంటర్నేషనల్ గ్లోరీ అవార్డుకు ఎంపిక చేసినట్లు మనం ఫౌండేషన్ చైర్మెన్ చక్రవర్తి తెలిపారు. నేటి సమాజంలో మహిళల సమస్యలపై నిరంతరం స్పందిస్తున్న తీరు బాగుందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం నేను చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపి అవార్డును ఇచ్చి ప్రోత్సహిస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు సావిత్రిభాయ్ పూలే అవార్డు రావడం గర్వంగ ఉందన్నారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సీబీసీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలి

- టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్దన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-కాప్రా

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సీబీసీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ కమిషన్ చైర్మెన్ తక్షణమే రాజీనామా చేయాలని, సిట్‌తో కాకుండా సీబీసీఐడీతో విచారణ జరిపించాలని, పేపర్ లీకేజీ, చైర్మెన్, కార్యదర్శి, కమిషన్ సభ్యుల బాధ్యతా రాహిత్యాన్ని నిరసిస్తూ టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తుంటే అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు.. పేపర్ లీకేజీపై సీబీసీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఇతర సెక్షన్లలో డ్యూటీ చేసే వ్యక్తులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారో, యూజర్ ఐడీ, పాస్ వర్డ్‌లు వారి చేతికి ఎలా వచ్చాయో, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పులిదిండి ప్రవీణ్ కుమార్ మరియు నెట్వర్క్ మేనేజర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డిల పాత్రపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాది నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పట్ల నమ్మకం కోల్పోయారని, వేల రూపాయలు కోచింగ్ సెంటర్లలో వెచ్చించి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువత తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్నారని అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో 350పైగా ఉద్యోగ సిబ్బంది అవసరం ఉండగా కేవలం 80 మంది సిబ్బందితో కాలం వెళ్ళదీస్తున్నారని, కాన్ఫిడెన్షియల్ విభాగంలోకి ఎవరు వెళ్తున్నారో పర్యవేక్షణ లేదని, టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్దన్ రెడ్డి ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నెట్వర్క్ మేనేజర్ రాజశేఖర్, బీజేపీ కార్యకర్త అని, రాజకీయ కోణంలోనూ దీనిపై సీబీసీఐడీతో విచారణ జరిపించాలని కోరారు. అసిస్టెంట్ ఇంజినీర్, వెటర్నరీ సర్జన్ పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయని, ఇటీవల నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలు గురుకుల ప్రిన్సిపాల్, గ్రూప్-1 తదితర ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయనే సందేహం అభ్యర్థులలో నెలకొందని, దీనంతటిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని కోరారు. సిట్ వేసి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. కమిషన్ సభ్యులందరిపైనా విచారణ చేపట్టాలని తెలంగాణ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని, అవసరమైతే కొత్త కమిషన్ వేయాలని, ప్రస్తుత కమిషన్ రద్దు చేయాలని కోరారు. తెలంగాణ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని నిరసన తెలుతున్న మాపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి తీవ్ర తోపులాట నడుమ అరెస్టు చేశారనీ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకత్వానికి పలువురికి గాయాలయ్యాయని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ లెనిన్ గువేరా, నాయకులు కిరణ్, నాగేంద్ర, అస్మి పాల్గొన్నారు.

ఉద్రిక్తంగా మారిన చలో రాజ్‌భవన్



నవతెలంగాణ-కాప్రా

అదానీ షేర్ల స్కామ్‌పై దర్యాప్తునకు డిమాండ్ చేస్తూ బుధవారం కాంగ్రెస్ నేతలు చేపట్టిన ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. గాంధీ భవన్ నుంచి ర్యాలీగా బయలుదేరిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో పాటు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిని పంజాగుట్ట పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నేతలను మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు పరామర్శించారు. ఈ క్రమంలో పోలీసులు, నేతల మధ్య తోపులాట జరిగింది. రోడ్డుపై కూర్చుని కాంగ్రెస్ నేతలు ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని ఆస్తులు ఒక్కరిద్దరికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. దేశ సంపద దేశ ప్రజలకే చెందాలన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం పనిచేసిందని... కానీ మోడీ వచ్చాక దేశ సంపదను ఒక్కరిద్దరికే కట్టబెడుతున్నారని మండిపడ్డారు. దేశం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశం కోసం పాదయాత్ర చేశారన్నారు. అదానీపై మోడీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తమ పోరాటం ప్రజల కోసం, ఈ దేశం సంపద, రక్షణ కోసమని స్పష్టం చేశారు. రాజ్‌భవన్‌కు వెళ్లి తమ నిరసన తెలపడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఛలో రాజ్‌భవన్ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, చిన్నారెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, నాయకులు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సంగిశెట్టి జగదీష్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
I.A.No. 517 of 2021
in
O.S.No. 1208 OF 2017

Between:
L.Lakshmi Devi and 2 others ....Petitioners/Plaintiffs
And
Md.Yakub and 3 others ....Respondents/Defendants

NOTICE TO RESPONDENT No.3

To,
Mohan Lal Yadav S/o.Late. Narayan Lal Yadav, R/o.H.No.14-8-129, Chudibazar, Opp: MCH Office,Begumbazar, Hyderabad.
Take notice that the above named petitioners/plaintiffs filed the above I.A. and the said I.A. is posted to **31.03.2023** for your appearance either in person or through an Advocate, duly instructed by you otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

K.V.JANARDHAN RAO
Advocate
Plot No.9, Durganagar Colony, Panjagutta, Hyderabad – 82.
Counsel for the Petitioners/Plaintiffs

కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరి పాలిమర్స్ పరిశ్రమలో 140 మంది కార్మికులకు గత 8 నెలలుగా వేతనాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక కార్మికుడు కుటుంబాన్ని పోషించుకునేందుకు అప్పులు చేసి వాటిని తిరిగి చెల్లించలేక మానసిక వేదనకు గురై గుండెపోటుతో మరణించాడు. ఈ విషాద సంఘటన గురించి తెలుసుకున్న ప్రేరణ ఫౌండేషన్ ఒక్కో కార్మికుని కుటుంబానికి పది కిలోల బియ్యం, కిలో కంది పప్పు చొప్పున 60 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ శరత్ సుదర్శి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను తమ ఫౌండేషన్ నిర్వహిస్తుందన్నారు. అలాగే అనాథ, నిరుపేద పిల్లలకు చదువుకునేందుకు దాతల సహకారంతో ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. అమ్మాయిలు రుతుస్రావ సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ఉచింగా శానిటరీ ప్యాడ్స్ పంచుతున్నామన్నారు. ఈ విధంగా మహిళా సాధికారత కోసం సరుకులు స్పాన్సర్ చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సహృదయా ఫౌండేషన్ (యుఎస్ఏ) వ్యవస్థాపకులు బిందు తాడివాకా, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రివ్యాల్ ఉయ్యూరి, దయానంద వరప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ కుషాయిగూడ సభ్యులు మధుసుదన్ రెడ్డి, రాంచదర్, కోయా వెంకటేశ్వరరావు, గోపి, హేమంత్ రాజులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ధర్నా

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

ఎన్.బాలమల్లేష్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ అల్వాల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ఇండస్థలాలు ఇవ్వాలని, ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఇల్లు నిర్మించుకోవడానికి ఆరు లక్షల రూపాయలు సహాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు తెల్ల రేషన్ కార్డులు అందించాలన్నారు. ఏప్రిల్ లో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 171 లో అక్రమ నిర్మాణంలో ఉన్నాయని, పట్టా స్థలం కబ్జా అవుతుందని అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. అధికారులు ఇకనైనా సర్వే చేసి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరారు. కౌకూర్ భాష పేటలో సర్వేనెంబర్ 27లో చెరువును కబ్జా చేస్తూ భూ కబ్జాదారులు అమ్ముకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాలు లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంపును పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాయి లు గౌడ్, అల్వాల్ మండల సిపిఐ కార్యదర్శి సహదేవ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **Pramod Gupta** R/O E-803, Necklace Pride, 6-6-8 To 32 & 395, Kavadiguda, B/S CGO Towers, Sec'bad, Hyd-80, T.S. **Changed My Name As Pramod Kumar Gupta S/O Madan Lal Gupta.**

SAWAN SABOO - 9440560256

హామీలు అమలు చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

హామీలు అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ విమర్శించారు. బుధవారం హత్ సే హత్ జూడో యాత్ర మౌలాలి డివిజన్‌లో ఉల్ఫత్ నగర్, హనుమాన్ నగర్, కృష్ణానగర్, శివాజీ నగర్, ఆర్టీసీ కాలనీలో బుధవారం రోజున నందికంటి శ్రీధర్ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహేశ్వరి యాదవ్, వంశీ ముదిరాజ్, వినోద్ యాదవ్, వి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ ముదిరాజ్ సానాది శంకర్ మహేందర్ గౌడ్ హమీద్ భాయ్ అరుణ్ కుమార్ కిరణ్ హైదర్ బాయ్ రైముద్దీన్ శ్యామ్ సత్యనారాయణ ఆలీ జాన్ అల్ మదర్ సలీం బాకర్ రవి జయరాం నాగరాజ్ గౌడ్ చక్రం శ్రీను ముక్తర్ మజీద్ చంద్రకళ భాగ్యరాణి అన్నమ్మ ఆషారాణి స్వప్న, ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహేశ్వరి వినోద్ యాదవ్, అరుణ్ గౌడ్, వంశీ ముదిరాజ్, అమిద్, లిజన్ హైదర్, నరసింహ, ముక్తర్, భాగ్యరాణి, చంద్రకళ, ఆషారాణి, అన్నమ్మ, చక్రం సలీం, శ్యామ్, క్రాంతి, కిస్తీ థామస్, మాజీ త్ హైమద్, కిరణ్, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి, ఉమేష్ సింగ్, వి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ ముదిరాజ్, యువత అధ్యక్షులు రెబ్బ వాసు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించిన పలువురిపై కేసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించిన పలువురిపై బేగంబజార్ పోలీసులు కేసులు నమోదు చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం పలువురు విద్యార్థులు, వివిధ సంఘాలు టీఎస్‌పీఎస్సీ ముట్టడిం చేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఏ.బానుప్రకాష్‌తో పాటు మరో ఆరుగురిపై వివిధ సెక్షన కింద నాన్‌బెయి లబుల్ కేసులు నమోదు చేసిన బేగంబజార్ పోలీసులు వారిని అరెస్టు చేశారు.

కుషాయిగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్‌గా రజిత



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్‌గా కె.రజిత బుధవారం బాధ్యత స్వీకరించారు. చెంగిచెర్ల డిపోలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసి బదిలీపై కుషాయిగూడ డిపోకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ డిపో అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు

వీధి కుక్కలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కాప్రా

యుపీఎస్ కమలా నగర్‌లో వీధి కుక్కలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో దాదాపు 120 స్కూల్ పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ కమిషనర్ మాట్లాడుతూ దాడుల వల్ల ఎక్కువగా నష్టపోయేది దాడులకు గురి అయ్యేది స్కూల్ పిల్లలు మరియు చిన్నపిల్లలే, కావున పిల్లలు వీధి కుక్కల నుంచి జాగ్రత్త వహించాలని చెప్పడం జరిగింది. ఎవరికైనా కుక్కలు కరిచినట్లయితే వెంటనే ప్రభుత్వ దవాఖానాకు వెళ్లి వాక్సినేషన్ చేసుకోవాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్నరెడ్డి ఎస్ఎస్ నాగరాజు ఎస్ఎఫ్ఏ ఆరోన్ స్కూల్ ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



IN THE COURT OF THE HON'BLE IXth ADDITIONAL DISTRICT JUDGE R.R.DISTRICT : AT L.B.NAGAR.
I.A.No.365 of 2022
In
O.S.No. 916 of 2022

Between:
Smt Chandippa Lakshmi ...Petitioner/Plaintiff
AND
Sri Patnam Manikya Reddy & others .....Respondents/Defendants /Pros Def. No.9 to 12

To,
Mr.Patnam Manoj Reddy, S/o Patnam Goverdhan Reddy
Aged about:23 years, Occ: student
R/o.H.No.2-36, Singapoor(v), Shankerpally (M), Ranga Reddy District. T.S-501203 proposed D-12

Please take Notices, by the Proposed Defendant. No.12, as the Petitioner/ Plaintiff filed suit for Partition & other relief against all the defendants, in that one implead petition (I.A.No.365/2022) is pending against Proposed Defendant. No.9 to 12 to implead them in the above court for your appearance & hearing by personnel or through advocate and case is posted to 06-04-2023 at 10.30A.M, otherwise the suit proceeding will be heard and pass order based on record/documents.

(BY THE ORDER OF COURT)

B.SREENATH
(ADVOCATE)
Office: Flat No.103, H.No.16-2-836/53, Sree Virinchi Apartment, L.I.C.Colony, Saidabad, Hyd-59.
(M) # 9246151647,7660044255.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE (MACT) :AT:KARIMNAGAR
O.P. NO. 115 OF 2022

Between:
Yamsani Jyothi & Others ...Petitioners
AND
Padsanaboyini Saidulu and others ...Respondents

To,
R.1&R.2
R1. Padsanaboyina Saidulu S/o Muthyalu, aged 30 years, Caste: Mudiraj, Occupation: Driver of Lorry bearing No.TS-07-UH-8967, R/o H.No.3-94/1, New Donipamula [V] of Chandur [M] of Nalgonda District, Pin No.: 508255, Telangana State. Presently Residing at Manikonda, Hyderabad.
R2. M/s [Registered Owner] Sri Adithya Building Materials R/by Kanaka Mahalakshmi Nalla, age: not known to the petitioner but major, Occupation: Owner of Lorry bearing No.TS-07-UH-8967, R/o F.No. G-1, INDRACHANDRA EMC Panchavati Colony, Harivillu, Manikonda, Rajendra Nagar, Rangareddy District, Telanagana State, Pin No.500089

WHEREAS the above named petitioner has filed a petition **U/s. 166 (1) (c) of M.V.Act** against you.

Take Notice that the above said case **posted on 27-03-2023 at 10:30 am.** On the above said Court, for your appearance and counter if any. You are hereby directed to appear before the said Court in person or through pleader. In case of making default the petition will be heard and determined in your absence.

//By Order of the Court//
Sd/-
THANUKU SREERAMULU
ADVOCATE, KARIMNAGAR
H.No. 1-4-124, Brahmana Veedhi, KARIMNAGAR-505 001
Cell: 9849295476(TS)

PUBLIC NOTICE

The General public hereby informed that **Sri. SHAIK JAMEEL, S/o. Sri. SHAIK KADEER**, aged about 26 years, Occ: Business R/o. H. No. 5-19, Singaipally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Telangana State., has approached the Alwal Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Sri. SHAIK JAMEEL and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of the House Bearing No. 3-69/A, (PTIN No. 1231201195), in Gramakantam, admeasuring 150 Sq. yds., or 125.4 Sq. mts., having built up area 223 Sft, (R.C.C.), Situated at Singaipally Village, Under Thumkunta Municipality, Shamirpet Mandal, Sub-Dist: Shamirpet, Medchal-Malkajgiri District, Telangana State and bounded by:
NORTH: House No. 3-61/5 of Sandhya, **SOUTH** : Road **EAST** : Road, **WEST**: House No. 4-65 of P. Giri.

P. SRINIVASA RAO
ADVOCATE
(M) 93466 66438
FLAT No. A-14, G.F.
SRINIVASA HEIGHTS APTS
ADARSHNAGAR, UPPAL, HYDERABAD-39

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి (ఎక్సైజ్) వారి కోర్టు, విజయనగరంలో
I.A. No.584/2018 IN O.S.439/2017
Smt. Guduru Ramakrishna. .....Petitioner/ Plaintiff
Vs.
Sri. Yedla Atchuta Ramarao and others .....Respondents

To
R3 Smt. Panthula Kameswari, W/o. late Panthula Sreeram, aged about 59 years, C/o. Ch.V.S.S. Sudhakar, Flat No 403, J.R.K. Street No. 9, Ashok Nagar, Hyderabad.
R4 Sri. Ch. Gopika Ramani, W/o. Ch.V.S.S. Sudhakar, D/o. Sri (late) Panthula Sri Ram, aged about 40 years, rest -do-.

పై నంబరు గల దావాలో, వాది/పిటీషనరు, రెండవ రెస్పాండెంటు మరణించిన దరిమిలా అతని వారసులుగా మిమ్ములను ప్రతివాదులుగా దావాలో చేర్చమని పిటీషను దాఖలు చేయగా, అందు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుండి సమనులు పంపినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక పోవడంవలన, శ్రీ కోర్టువారు ఈ పత్రికా ముఖముగా మీకు సమనులు పంపుటకై ఆదేశించి, మీ హాజరుకై సదరు పిటీషనును తే.11.04.2023దీ నాటికి వాయిదా వేసియున్నారు. కావున తే.11.04.2023దీ ఉదయం గం.10-30 లకు మీరు స్వయముగా గాని, లేక మీ వకీలుద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ వాదనను వినిపించుకొనవలెను. లేనియెడల లభ్యమగు రికార్డుల మూలముగా మీ పరోక్షములో తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆదేశములతో ప్రచురించడమైనది.)

కె.కృష్ణమూర్తి
వాది తరపు న్యాయవాది
కూరెళ్ళ వారి వీధి, కొత్తపేట
విజయనగరం - 535002.
ఆంధ్రప్రదేశ్

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL.METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT L.B.NAGAR
O.S.No. 718 of 2022

Between:-
M/s. St. Vincent Educational Society. Rep.by its General Secretary, M. Rajendra Krishna .....Plaintiff
And
E.Chandra Mohan And another .....Defendants

To
D-1 E.Chandra Mohan S/o.Bikshapathi, R/o. Devathala Bavi. Nagaram Village. Keesara Mandal, Medchal-Malkajgiri District
D-2 N.Hari Babu Goud, S/o.Bikshaathi Goud, R/o. Yadgarpally Village. Keesara Mandal, Medchal-Malkajgiri District.

Take notice that the above named Plaintiff filed the above Suit for Perpetual Injunction in respect of the Suit Schedule Property against both of you and the said suit is stands posted to 03-04-2023 for your appearance and Written Statement. Hence, you are hereby directed to appear before the above Court on 03-04-2023 at 10.30 a.m. either in person or through an Advocate. failing which the matter will be decided, basing on the documents available on record.

(BY ORDER OF THE COURT)
M/s.G. Venkat Ram Reddy
Advocates,
H.No: 1-9-323/13, Hanuman Nagar, Kushaiguda, Hyderabad-500062.
Counsel for the Plaintiff

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి (ఎక్సైజ్) వారి కోర్టు, విజయనగరంలో
I.A. No.585/2018 IN O.S.398/2016
Smt. Guduru Ramakrishna. .....Petitioner/ Plaintiff
Vs.
Sri. Panthula Sri Ram (Died) and others. .....Respondents

To
R.3. Smt. Panthula Kameswari, W/o. late Panthula Sreeram, aged about 59 years, C/o. Ch. V.S.S. Sudhakar, Flat No. 403, J.R.K. Street No.9, Ashok Nagar, Hyderabad.
R.4. Sri. Ch. Gopika Ramani, W/o. Ch.V.S.S. Sudhakar, D/O. Sri (late) Panthula Sri Ram, aged about 40 years, rest -do-.
R.5. Kum. Panthula Uma Maheswari, D/o late Panthula Sreeram, aged about 34 years, Hindu, rest-do-.

పై నంబరు గల దావాలో, వాది/పిటీషనరు, మొదటి రెస్పాండెంటు మరణించిన దరిమిలా అతని వారసులుగా మిమ్ములను ప్రతివాదులుగా దావాలో చేర్చమని పిటీషను దాఖలు చేయగా, అందు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుండి సమనులు పంపినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక పోవడంవలన, శ్రీ కోర్టువారు ఈ పత్రికా ముఖముగా మీకు సమనులు పంపుటకై ఆదేశించి, మీ హాజరుకై సదరు పిటీషనును తే.28.03.2023దీ నాటికి వాయిదా వేసియున్నారు. కావున తే.28.03.2023 ఉదయం గం.10-30 లకు మీరు స్వయముగా గాని, లేక మీ వకీలుద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ వాదనను వినిపించుకొనవలెను. లేనియెడల లభ్యమగు రికార్డుల మూలముగా మీ పరోక్షములో తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆదేశములతో ప్రచురించడమైనది.)

కె.కృష్ణమూర్తి
వాది తరపు న్యాయవాది
కూరెళ్ళ వారి వీధి, కొత్తపేట
విజయనగరం - 535002.
ఆంధ్రప్రదేశ్

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS: AT: HYDERABAD
O.S. No. 690 OF 2023

Between:
Sri Sangu Rajaiah @ Raju & 6 others .....Plaintiffs
AND
1. The Tahsildar, Himayathnagar Mandal, Hyderabad District,
2. All the concerned. .....Defendants

To,
ALL THE CONCERNED,

The above named Plaintiffs have filed the above Original Suit bearing O.S.No.690 of 2023 on the file of the HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, at Hyderabad, for declaration to declare them as legal heirs and successors of Late Smt.S.Mani and consequently declaring the Plaintiffs are the absolute owners and possessors of the Suit Schedule Property i.e., Residential house bearing Municipal No.1-2-606/207, Sy.No.41, admeasuring 54.50 Sq.yards equivallent to 45.56 Sq.mtrs situated at Bandamaisamma Nagar, Near Phool Bagh, slum area Hyderabad, Telangana.
Please take notice that the above O.S. is stands posted to 06-04-2023 for your appearance and in case of default to appear in person or through Counsel, the above suit will be heard and determined accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
YAGATEELA NAGESWAR
ADVOCATE
Flat No.402, ManikantaNivas, Road No.3, Chennareddy Nagar, Amberpet, Hyderabad-500013
COUNSEL FOR PLAINTIFFS
Email: nag434@gmail.com
Phone: 9949452168

PUBLIC NOTICE

The general public hereby informed that MANIK CHOUDHARY S/o. PARASAMAL CHOUDHARY aged about 38 years, Occupation: Business, R/o. H.Nos 8-2-293/82/GTN/76-GF, Goutham Nagar, Shaikpet, Film Nagar, Jubilee Hills, Hyderabad., has approached the Shriram Finance Ltd., Balanagar Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to MANIK CHOUDHARY S/o PARASAMAL CHOUDHARY, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of Property House bearing Municipal No.8-2-293/82/GTN/76-GF (PTIN No. 1100880253), admeasuring 60 Sq.Yds., Consisting of Ground Floor having Plinth area of 540 Sft, in Sy.No.102/1, Situated at Gowtharn Nagar, Shaikpet, Film Nagar, Jubilee Hills, Hyderabad., and bounded by:
Boundaries of House bearing Municipal No.8-2-293/82/GTN/76-GF
NORTH : Neighbours House. **SOUTH** : Road. **EAST** : Road. **WEST** : Neighbours House No.8-2-293/82/GF/J-169.

by
R. VENKATESHWAR RAO
ADVOCATE
5-3-29. Neer Ramlayam Temple, Kukatpally, Hyderabad - 72.
Cell.:9391093566, 8519985749
Email : Vankateshwarraoadv@gmail.com

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.No. 1310 OF 2022

Between:
S. Maheshwari & another ...Plaintiff
AND
Sri Rajaiah & another ...Defendants

To,
Sri Rajaiah, S/o Not known to Petitioner/Appellant aged: Major, Occ.: Private Service, R/o. H.No.13-6-839/2, Banjewadi, Karwan, Hyderabad. .....Defendant No.1

PLEASE TAKE NOTICE that the above named Plaintiff filed the above suit for Perpetual Injunction vide O.S. No.1310/2022 and the same is stand posted for your appearance on 23-03-2023 at 10:30 A.M. in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per Law.

//By order of the Hon'ble Court//
SRI C. SRI RAM
G. SRI HARI KUMAR
P. VEENA MADHURI
Advocates
0/o. Flat No.G4 B, Ground Floor, Vijay Vihar Aprts., Amba Garden Mehdipatnam Hyderabad, T.S. Cell No.9346614293

IN THE COURT OF THE HON'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGE, CCC, AT : HYDERBAD. O.S. No. 624 OF 2022
BETWEEN:-
1) Smt K. Manjula Vani W/o Sri. K. M. Nagender, Aged about 60 Years, Occ: Household, R/o Plot No. 5, Seethapathy Colony, West Marredpally, Secundrabad-500026.
2) Smt P. Neerajakshi W/o P. V. Sai Kumar, Aged about 54 Years, Occ: Household, R/o 30-1613, Plot No. 35, Suryanagar Enclave, Road No. 1, Lower Mini Tankbund, Safilguda, Secundrabad-500056 ....Plaintiffs
AND
1. Sri A.J. Subash Kumar S/o Late A. Jagannatham,Aged about 56 Yrs, Occ: LIC Officer,
2. Sri A. Siddharth S/o Sri A.J. Subash Kumar, Aged about 56 Years, Occ: LIC Officer, Defendant no. 1 & 2 are R/o H. No. 13-4-600, Karwan, Asif Nagar, Hyderabad -500067 also at: Flat No. 401, Vaishanavi Enclave, IV Floor, P.V. Narsimha Rao Pillar No. 196, Upparpally, Rajendranagar, R.R. Dist 500048.
3. Sri A. Sharadha W/o A.Sathyanarayana Aged about 67 Years, Occ: Housewife, R/o H. No. 13-4-599, Kulsumpura, Karwan, Asif Nagar, Hyderabad -500067.
4. Sri Subash Chand Jain S/o Sri Chanderlal Jain, Aged about 60 Years, Occ: Business, R/o H. No. 13-6-748/A/2, Karwan, Hyderabad
5. Bank Manager, State Bank of India, Puranpool Branch, H.No.14-10-1284/1286, 1st Floor, Gandhi Circle, Puranapul Junction, Puranapul, Hyd'bad, Telangana Pin - 500006.
6. Bank Manager, Punjab National Bank Koti Branch, Hardwar Hotel Building, 4-5-214, Sultan Bazar, Koti, Hyd'bad, Telangana-195
7. Joint Sub-Registrar Officer, Golconda Door No: 13-6-441/B/81, Adj to Bandhan Function Hall, Jaffarguda, RingRoad, Hyderabad
8. Bank Manager, State Bank of India, Karvan Branch, Near Tappachabutra, Police Station, Hyderabad, Telangana -067. ..Defendants
To
Sri Subash Chand Jain S/o Sri Chanderlal Jain, Aged about 60 Years, Occ: Business, R/o H. No. 13-6-748/A/2, Karwan, Hyderabad
Please take notice that my clients, Smt K. Manjula Vani, and another have filed the above suit against you the Defendants, including you, for Partition and separate possession declaration to declare the Sale deed bearing no. 4489/2007 dated 05/10/2007, Gift deed bearing no. 2221/2020 dated 29/05/2020 & Sale deed bearing no. 5789/2021 dated 30/10/2021 as not binding on the plaintiffs and perpetual injunction and for recover of money . The Hon'ble Court has posted the above suit to 24/03/2023 for your appearance. Unless you appear, either in person or through your counsel, before the Court for Trial and Disposal of Commercial Disputes and XXIV Additional Chief Judge, City Civil Court, Hyderabad, on 24/03/2023 at 10-30 A.M., the above suit will be hear and decided ex parte.
(BY ORDER OF THE COURT FOR XVII ADDL. SENIOR CIVIL JUDGE, CCC, AT: HYDERBAD)

P. VEERABHADRA RAO
Advocates
H. No. 1-8-700/16, Padma Colony, Behind Shankar Math, Nallakunta, Hyderabad-500 044. Cell: 9849210484, E- Mail: veerap95@gmail.com

'కల్యాణలక్ష్మి'తో పేదలకు మేలు'



నవతెలంగాణ-సంతోష్ నగర్

షాదిముబారక్, కల్యాణ లక్ష్మి పథకాల వల్ల నిరుపేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. నియోజక వర్గంలోని చార్మినార్, సైదాబాద్, అంబర్ పేట మండల పరిధిలోని సుమారు 30 మంది లబ్దిదారులకు షాదిముబారక్, కల్యాణలక్ష్మి చెక్కు లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి లాంటి పథకాలు మహిళలకు అండగా ఉంటాయన్నారు. మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమా నికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారుల శ్రీకాంత్, హరిబాబు, సాయికిరణ్, మహ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్తీక్ రెడ్డి



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శారదా లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం పంచమ వార్షికోత్సవం సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని దేవున్ని ప్రార్థించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కాలనీల సంక్షేమ సంఘం కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పరీక్షల కాలంలో వైరల్ పంజా..

- జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న హాస్టల్ విద్యార్థులు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రస్తుతం వైరల్ ఫీవర్లు పంజా విసురుతున్నాయి. అసలే ఇది పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా సీజన్ మారితే కొందరిలో జ్వరం, జలుబు,దగ్గు లాంటి అనారోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. దీంతో మాములు అనారోగ్య లక్షణాలు, వైరస్ వల్ల వచ్చే లక్షణాల మధ్య తేడా గుర్తించడం చాలా కష్టం అవుతుంది. కొన్ని వైరస్‌ల లక్షణాలు గుర్తించడం చాలా కష్టం అలాంటి వాటిలో ప్రస్తుతం అడేనో, ఇన్‌ఫ్లూయెంజా(H3N2) వైరస్ ఫీవర్స్ దేశమంతా విజృంభి స్తున్నాయి. ఈ వైరల్ ఫీవర్స్ పిల్లలతో పాటు పెద్దలకు కూడా సోకుతున్నాయి. కానీ చిన్నపిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువ కాబట్టి పిల్లలు ఈ వైరస్ బారిన ఎక్కువగా పడుతున్నారు.

హయత్ నగర్ లోని ఓ ప్రయివేటు ఇంటర్మీడియట్ బాలికల హాస్టల్ లో ఇటీవల బాలికలు వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడినట్టు తెలిసింది. అసలే ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఉన్న పరిసరాల పరిశుభ్రతపై కనీసం సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అడేనో వైరస్

తేలిక పాటి జలుబు, జ్వరం, గొంతు నొప్పి, శ్వాస కోశ ఇబ్బం దులు న్యుమోనియా, కండ్ల కలక,కడుపులో మంట, తీవ్రమైన గ్యాస్ట్రో ఎంటేరిటీస్ వంటి లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ వైరస్ సోకిన వ్యక్తులు దగ్గడం,తుమ్మడం తాకడంతో పాటు మాల మూత్రాల ద్వారా కూడా ఇది ఇతరులకు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఇన్ ఫ్లూయెంజా

జ్వరం,దగ్గు,ముక్కు కారడం, శ్వాస కోశ సమస్యలతో పాటు ఒళ్ళు నొప్పులు, వికారం,వాంతులు లేదా అతిసారం వంటి H3N2 ఇన్‌ఫ్లూయెంజాలో ప్రధాన లక్షణాలు. ఉబ్బసం, ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు ఉన్న వారికి ఈ ఫీవర్ ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుంది .ఒకరి నుంచి ఒకరికి సోకుతుండడంతో ఆహారం కలిసి తినవద్దు. గొంతు నొప్పి తగ్గించేందుకు గోరు వెచ్చని నీటిలో కల్ల ఉప్పు వేసుకుని,తరచు పుక్కిలి ఊయడం,లేదా మార్కెట్ లో యాంటీ సెప్టిక్ లోషన్లు కలిపి పుక్కిలి పట్టడం మంచి ది. నీరు కలుషితం అయితే కాచి చల్లార్చి తాగాలి.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి.శరీరం డీ హైడ్రేషన్ కాకుండా కొబ్బ రి నీరు ఎక్కువగా తాగాలి.వేప ఆకు డెంగ్యూ వైరస్ వ్యాప్తి ని అరికడుతుంది. వేప ఆకులతో స్నానం చేయాలి. ఆహార పదార్థా లపై మూతలు పెట్టాలి.

తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ఇక ఈ వైరల్ ఫివర్‌ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చేతులను క్రమం తప్పకుండా సబ్బుతో కడగాలని, లక్షణాలు ఉన్నవారు మాస్కులు ధరించాలని చెబుతున్నారు. అలాగే షేక్ హ్యాండ్‌లు, ఆలింగనాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మడం వంటివి చేయొద్దని సూచిస్తున్నారు.

సీఎస్, డీఎస్‌లకు ముగిసిన శిక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

పదో తరగతి వార్షిక పరీక్షల విధుల్లో పాల్గొనే చీఫ్ సూపరిటెండెంట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, కస్టోడియన్‌లు, జాయింట్ కస్టోడియన్‌తో పాటు ఇతర విధులు నిర్వహించే ఉద్యోగులకు పరీక్షల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ చేపట్టింది. హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణీ ఆదేశాల మేరకు పరీక్షల విభాగం ఆధ్వర్యంలో నగరంలోని 12 జోన్లకు చెందిన సీఎస్, డీఎస్‌లతో పాటు ఇతర అధికారులకు రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అమీర్ పేటలోని డీకే రోడ్డులోని కన్యా గురుకుల హై స్కూల్‌లో అమీర్‌పేట్, ఖైరతాబాద్, గోల్కొండ జోన్లకు చెందిన అధికారులకు టెన్త్ వార్షిక పరీక్షల నిర్వహణపై అవగాహన శిక్షణ ఇచ్చారు. పరీక్షల సమయంలో అధికారుల విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పలు సలహాలు, సూచనలు చేసినట్టు జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జూపల్లి నర్సింగ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణీ, డిప్యూటీ ఈవోలు చిరంజీవి, సామ్యూల్ రాజ్, వెంకటేశ్వర్లు, యాదయ్య, డిప్యూటీ ఐవోఎస్‌లు తదితరులు పాల్గొన్నారు. వచ్చే నెల 4వ తేదీ నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్



నవతెలంగాణ-తుర్కయాంజల్

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం రాగన్నగూడలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బి.శంకర్ మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్ష పేపర్ కూడా లీకైనట్టుగా వార్తలు వస్తున్నాయని, తెలంగాణ ఏర్పడిన నుంచి నియామకాలు లేక ఎన్నో యేండ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూపులు చూస్తున్న నిరుద్యోగులు ఇలాంటి చర్యలు తీవ్ర నష్టం చేస్తాయన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి, విలువైన సమయం కేటాయించి లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు కోచింగ్ తీసుకుంటున్నారన్నారు. బోర్డులో ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహించిన బోర్డు చైర్మెన్ బి. జనార్దన్ రెడ్డి, బోర్డు కార్యదర్శి పాత్రపైనా, సభ్యుల పాత్రపైనా విచారణ జరిపించాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి చైర్మెన్‌ను తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. వీరితోపాటు బోర్డులో వీరి వెనక ఉన్న వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధు, జిల్లా కమిటీ సభ్యులు విప్లవ్, శ్రీకాంత్, మద్దెల శ్రీకాంత్, తరంగ్, స్టాలిన్, శివ పాల్గొన్నారు.

నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కమాన్ నుంచి ప్రతాప్ సింగారం క్రాస్ రోడ్డు వరకు చేపట్టిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులతో కలిసి వారు రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు తగు సూచనలు చేయడంతో పాటు రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనుల పట్ల మేయర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతున్న నగరం మరింత విస్తరిస్తున్న క్రమంలో పెరుగుతున్న జనాభాకు సరిపడ మౌలిక వసతుల కల్పన కోసం మున్సిపల్ కార్పొరేషన్ బహత్తర ప్రణాళికలను అములు చేస్తుందని మేయర్ అన్నారు. ఇందులో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ కమాన్ నుంచి ప్రతాప్ సింగారం క్రాస్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం జరిగిందన్నారు.

ఇరువైపులా డ్రయినేజీ నిర్మాణంతో పాటు ఇప్పటికే వినియోగంలో ఉన్న పాత సి.సి లైన్ల స్థానంలో ప్రజల అవసరాల నేపథ్యంలో 200 డయా కలిగిన పైప్ లైన్ నిర్మాణ పనులు హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ సీవరేజ్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంబాలను మార్చే ప్రక్రియ పనులు సుమారు 75 శాతం పూర్తయిందని తెలిపారు. పాత గ్రామంలో రోడ్డు విస్తరణకు ప్రజల స్వచ్ఛంద సహకారం వల్ల ప్రభుత్వం టీడీఆర్ బాండ్స్ త్వరగా అందిస్తుండటంతో గహ యజమానులు తమ ఇండ్లను వెనక్కి జరుపుతుండడంతో రోడ్డు విస్తరణ పనులు జాప్యంలేకుండా జరుగుతున్నాయన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే టీడీఆర్ అందజేయాలని మేయర్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు నిర్ణిత గడువు లోపు పూర్తి చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు. కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, టీపీఎస్ రాజీవ్ రెడ్డి, విద్యుత్ అధికారులు, జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్


నవతెలంగాణ-సరూర్‌నగర్

సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 538 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 532 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆరుగురు గైర్హాజరయ్యారు. సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్‌తో పాటు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి వెంక్యా నాయక్ సందర్శించారు. ఎక్కడా లోటుపాట్లు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని కళాశాల నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు.

అట్టహాసంగా ప్రారంభమైన వార్షిక స్పోర్ట్స్







నవతెలంగాణ-సిటీబ్యూరో

గోషామహల్‌లోని శివ కుమార్‌లాల్ పోలీస్ స్టేడియంలో పోలీసుల ఆధ్వర్యంలో 'వార్షిక స్పోర్ట్స్' అట్టహా సంగా ప్రారంభమైయాయి. ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటుడు అడవి శేష్, నగరపోలీస్ కమిషనర్ సీపీ ఆనంద్ ప్రారంభించారు. నాలుగురోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్ బాల్‌తోపాటు పలు క్రీడల్లో సీపీ ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే సీపీ ఆడిన తీరు ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకట్టుకుంది. సీపీ ఫిట్‌నెస్ చూసి ప్రతీ ఒక్కరు ఆశ్చర్యపోయారు.

గొప్ప మహానుభావుడు మాన్యశ్రీ కాన్షీరామ్

- డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

భారతదేశంలో నిస్వార్థంగా జీవిత కాలం అణిచివేతకు గురైన ప్రజల కోసం పని చేసి, వారిని అధికారంలోకి తీసుకు రావడం కోసం జీవించి నిరూపించిన గొప్ప మహాను భావుడు బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ అన్నారు. బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామంలో కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ హాజరై కాన్షీరామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇబ్రం శేఖర్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో తాను మాత్రమే నాయకుడు కావాలని కోరుకుని ఎందరో ఉంటారని, కానీ అందుకు అందుకు భిన్నంగా తాను కాకుండా ఇతరులను నాయకులుగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ముఖ్యంగా పేదలు మహానుభావుల చరిత్రను అధ్యయనం చేయకపోవడం వల్లనే, వారు రాజ్యాధికారం సాధించలేక పోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అణగారిన ప్రజలు పూలే, అంబేద్కర్ కన్షిరామ్ చరిత్రలను అధ్యయనం చేయాలని సూచించారు. డబ్బుతోనే అధికారం వస్తుందని వేల సంవత్సారాలుగా భావిస్తున్న ప్రజలకు పూలే, అంబేద్కర్, కన్షిరామ్‌లు డబ్బు లేకుండానే అధికారం సాధించి చరిత్ర సృష్టించినట్టు గుర్తు చేశారు. కులం లేదని చెప్పేవారు మనల్ని మోసం చేస్తున్నట్లేనని, అందుకు ఉదాహరణ అత్యున్నత పదవిలో ఉన్న దేశ ప్రథమ పౌరుడు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, దివంగత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వంటి నాయకులను కూడా దేవాల యాలలోకి రానియ్యక పోవటం అందుకు నిదర్శమన్నారు. కులం పోయేంతవరకూ కులంతోనే పోరాటం చేయాలని కాన్సిరామ్ చెప్పారన్నారు. అధికారంతోనే బలవంతంగానైన ఆత్మగౌరవం దక్కుతుందని కాన్షీరామ్ తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. అది నిరూపించుటకు మాయావతిని ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసి చూపించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్న ఎన్నికల్లో రాష్ట్ర బీఎస్పీ అధినేత డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో బీఎస్పీ అధికారంలోకి రావాలని, అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ నర్సింగ్, పి.బాబు,అశోక్, ప్రత్యూష్, గుణ,సిద్ధు,కళ్యాణ్, మహేష్, నాగేష్, ఇబ్రహీం శాంతి కుమార్, రజనీకాంత్, వేణు, సంజీవ, శరత్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎస్.ఎన్.డి.పి. పనుల్లో భాగంగా లింగోజిగూడా డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో జరుగుతున్న పనులను బుధవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు కలిసి పరిశీలించారు. పది రోజుల క్రితం ఎస్.ఎన్.డి.పి.అధికారులచే ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేసి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్ర గార్డెన్స్ నుంచి ఉదయ్ నగర్ కాలనీ మీదుగా ఒక ప్యాకేజీ, వంగ శంకరమ్మ నుంచి పద్మ నగర్ కాలనీ మీదుగా ఒక ప్యాకేజీ పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనుల్లో వేగం పెంచి వచ్చే మే వరకు పూర్తి స్థాయిలో పనులు చేయాలని అధికారులకు, గుత్తేదారులకు తెలిపారు. అలాగే పనుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,మధు సాగర్, ఆశిష్ యాదవ్, అనిల్, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌంటింగ్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు



నవతెలంగాణ-హయత్‌నగర్

సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం టీచర్స్ ఎమ్మెల్సీ కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ తెలిపారు. బుధవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ గురువారం ఉదయం 8గంటలకే కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు 660మంది పోలీస్ సిబ్బందితో 4అంచెల బందోబస్తును ఏర్పాటు చేశామని చెప్పారు.



'సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలి'

నవతెలంగాణ-బోడుప్పల్

నేటి తరం విద్యార్థులకు విద్యతో పాటు కుటుంబ సంప్రదా యాలు, బంధాలు, మానవ సంబం ధాల గురించి తెలియజే యాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని శ్రీ చైతన్య విద్య సంస్థక చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో "ఫ్యామిలీ గ్లోరీ" పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాలు తెలిపేలా మన వ్యవహారికం ఉండాలని అన్నారు. డైరెక్టర్ శ్రీ విద్యా, ప్రిన్సిపాల్ ఎ.రాజేం దర్, ఎజీఎం వెంకట్, కో ఆర్డినేటర్ రమేష్ బాబు, డీన్ మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

తూకాలలో మోసాలను అరికట్టేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి

- వినియోగదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు పగిళ్ల జోజి



నవతెలంగాణ-నాగోల్

నిత్యావసర వస్తువులలో జరిగే కల్తీలను నియంత్రించి తూకాల్లో మోసాన్ని అరికట్టేందుకు సంబంధించిన శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని వినియోగదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు పగిళ్ల జ్యోజి డిమాండ్ చేశారు. బుధవారం అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని నాగోల్‌లోని ప్రజాసంఘాల కార్యాలయం డాంగే భవన్‌లో వినియోగదారుల జిల్లా బాధ్యులు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులను మోసం చేస్తున్న సంస్థలపై సంబంధిత శాఖల అధికారులు ఉక్కు పాదం మోపాలన్నారు. సామాన్య ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొంతమంది వ్యాపారస్తులు కల్తీ వస్తువులను విక్రయిస్తూ తమ ఇష్టారాజ్యంగా అధిక ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా తూకాలలో కూడా మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ అటువంటి వాటిని గుర్తించి నేరంగా పరిగణిస్తూ చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. తప్పుడు తూకాలపై, కల్తీ వస్తువులపై మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేసి వినియోగదారులను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో వై యాదగిరి, ఎండీ ఇస్మాయిల్, బీ యాదయ్య, కే రవి ,విక్రంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-నాగోల్

పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్, ఉప్పల పౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త చేయూతనిచ్చారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని, మేడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం జంగయ్య గౌడ్ - లక్ష్మి ల కూతురు మానస వివాహం కోసం హైదరాబాద్ నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసంలో తమ కూతురు పెండ్లికి సహకారం అందించాలని కోరారు. దాంతో ఉప్పల శ్రీనివాస గుప్త వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సతీమణి ఉప్పల ఫౌండేషన్ కో- చైర్ పర్సన్ ఉప్పల స్వప్నతో కలసి మంగళ సూత్రం, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఒక్క ఆర్యవైశ్యులకు మాత్రమే కాకుండా అన్ని కులాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి పుస్తె, మెట్టెలు సహాయం చేయడం జరుగుతుందని శ్రీనివాస గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో వధువు మానస, వారి కుటుంబ సభ్యులు రాములు, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో మరో దారుణం

- భార్యను గొడ్డలితో నరికి చంపి, మూడు నెలల కుమారుడిని సంపులో పడేసిన వ్యక్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

కట్టుకున్నోడే కడతేర్చాడు. కంటికిపాపలా కాపాడాల్సిన కన్నతండ్రే అంతమొందించాడు. భార్యను గొడ్డలితో నకిరి, ఆపై మూడు నెలల పసికందును సంపులో పడేసిన దారుణ సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం రేపింది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, బండరావిరాల గ్రామానికి చెందిన కందికంటి నర్సింగ్ రావుకు ముగ్గురు కుమార్తెలతోపాటు ఓ కుమారుడున్నాడు. పెద్ద కుమార్తె లావణ్య(28)కు 2018లో అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఏర్పుల ధన్‌రాజ్‌తో వివాహం జరిపించారు. దంపతులకు కూతురు ఆద్య(2ఏండ్లు), కుమారుడు క్రియన్స్(3 నెలలు) లున్నారు. కుమారిడి డెలివరీ కోసం వెళ్లిన లావణ్య పుట్టింట్లోనే ఉంది. పెండ్లయినప్పటి నుంచి అదనపు కట్నం డబ్బులు తీసుకురావాలంటూ లావణ్యతో ధన్‌రాజ్ గొడవపడుతున్నాడు. అప్పటి నుంచి మాన సికంగా వేధించడం, శారీరకంగా చితకబాదేవాడు. రోజురోజుకు ధనరాజ్ వేధింపులు అధికం కావడంతో లావణ్య తన తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దాంతో రెండు మూడు సార్లు పెద్దమన ుషులు వచ్చి నచ్చజెప్పి వెళ్లారు. అయినా కూడా ధన్‌రాజ్ ప్రవర్తనలో మార్పురాలేదు ఇదిలావుండగా బుధవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో తన కొడుకుకు టీకా వేయించాలని లావణ్యను, పిల్లలను పుట్టింటి నుంచి ధన్‌రాజ్ ఇంటికి తీసుకొ చ్చాడు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే భార్యతో గొడవ పడిన ధనరాజ్ ఒక్కసారీగా గొడ్డలితో ఆమెను దారు ణంగా నరికి చంపాడు. అనంతరం మూడు నెలల కుమారుడిని సంపులో పడేసి హతమార్చాడు. ఇది చూసిన రెండేండ్ల కుమార్తె ఆద్య భయంతో ఇంటి నుంచి బయటకు పారిపోయింది. దారుణానికి పాల్పడిన ధన్‌రాజ్ మాత్రం అందరూ చూస్తుం డగానే రక్తపు మరకలు అంటిన బట్టలతోనే పరార య్యాడు. స్థానికుల సమాచారంతో వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తం, సీఐ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.



ఓయూలో సైన్స్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం బ్రేక్ త్రు సైన్స్ సొసైటీ ఆధ్వర్యంలో సైన్ మెదటి మహా సభలు నిర్వహించారు. ఈ సభలకు డాక్టర్ వెంకటేశన్ (ఇందిరా గాంధీ అటామిక్ రీసెర్చ్ సెంటర్ , సైంటిస్ట్), డాక్టర్ సోమమార్ల (రిటైర్డ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐ సి ఏ ఆర్ న్యూ ఢిల్లీ), డాక్టర్ కె.బాబురావు (రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ ఐ ఐ సి టి హైదరాబాద్), డాక్టర్ భక్తియార్ చౌదరి (ప్రఖ్యాత స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్), డాక్టర్ ఆమంచి నాగేశ్వరరావు (ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్), డాక్టర్ ఆర్ గంగాధర్ (కన్వీనర్ బ్రేక్ త్రో సైన్స్ సొసైటీ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఆర్ గంగాధర్ (కన్వీనర్ బి ఎస్ ఎస్ తెలంగాణ కమిటీ) అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పతాన్ని పెంపొందించుకోవాలని కోరారు. స్కూల్లో చదువుతున్న వయసు నుంచే శాస్త్ర ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. డాక్టర్ కె. బాబు రావు మాట్లాడుతూ వాతావరణ మార్పులపై సరైన అవగాహన అవసరం అన్నారు. క్లైమేట్ పాలసీ తీసుకురావాలనీ, దానికోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. వాతావరణాన్ని కలుషితం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలను కట్టడి చేయాలని కోరారు. డాక్టర్ సోమమార్ల మాట్లాడుతూ కరోనా విజృంభిస్తున్నప్పుడు శాస్త్ర ప్రయోగాల ఫలితంగానే వ్యాక్సినేషన్ వచ్చిందనీ, అలాంటి సైన్సుకు పెద్ద పీటవేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ఆమంచి నాగేశ్వరరావు మాట్లాడుతూ పరిరక్షించాలని దాని కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ భక్తి ఆర్ చౌదరి మాట్లాడుతూ శరీరంలో జరుగుతున్న రోగ నిరోధక శక్తి గురించి వివరించారు. క్రమశిక్షణతో కూడుకున్న జీవన విధానమే పరిష్కార మార్గం అనీ, దానివల్ల రోగాల బారి నుండి తప్పించుకోవచ్చు అని తెలిపారు. కరోనాను నిరోధించడంలో శాస్త్ర ప్రయోగాల కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు.

మహాసభల్లో రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటు

అధ్యక్షులుగా డాక్టర్ ఆర్.గంగాధర్, ఉపాధ్యక్షులుగా దేవర్షి గంగాజి, డాక్టర్ వికాస్ శర్మ, డాక్టర్ నతనియల్, కార్యదర్శిగా శరత్, కోశాధికారిగా ఉషా కిరణ్, ఆఫీస్ సెక్రెటరీగా సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా పదిమంది, జనరల్ కౌన్సిల్ సభ్యులుగా 30 మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 250 మంది డెలిగేట్స్, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ సత్యనారాయణ సిద్ధాంత గ్రంథానికి పట్టా

నవతెలంగాణ-ఓయూ



పొ.శ్రీ.తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల పూర్వ ప్రధానాచార్యుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ "ఆధునిక తెలుగు సాహిత్య ధోరణులు' అన్న అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి మద్రాస్ విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ లిటరేచర్ (డి.లిట్.) పట్టాను ప్రకటించింది. ఈ మేరకు మద్రాస్ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఒక ప్రకటనలో విడుదల చేశారు. కవిగా, విమర్శకుడిగా, పరిశోధకుడిగా, వక్తగా, ఉత్తమ అధ్యాపకుడిగా, పరిపాలనాదక్షుడిగా బహుముఖీనమైన కృషిని కొనసాగిస్తున్న ఆచార్య ఎస్వీ సత్యనారాయణ 28 స్వీయ గ్రంథాలను ప్రకటించాడు. మరో 34 గ్రంథాలకు సంపాదకత్వం వహించాడు. డా.ఎస్వీ పర్యవేక్షణలో 15 పీహెచ్‌డీ పరిశోధనలు, 3 ఎం.ఫిల్ పరిశోధనలు జరిగాయి. తన సుదీర్ఘమైన 34 ఏండ్ల బోధనానుభవంలో 3 యూజీసీ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టులు, మరో మూడు మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టులు పూర్తి చేశాడు. 2017లో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహక కమిటీ (కోర్ కమిటీ) సభ్యుడిగా ఉన్నాడు. 2018లో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "పాఠశాల స్థాయిలో తప్పనిసరి తెలుగు" చట్టం రూపకల్పన కమిటీకి చైర్మన్ గానూ, ఆ తర్వాత పాఠశాలల్లో చట్టం అమలు పర్యవేక్షక కమిటీకి చైర్మన్ గానూ వ్యవహరించాడు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్న ఆచార్య ఎస్వీ సత్యనారాయణ ముప్పైకి పైగా పురస్కారాలను పొందాడు. రష్యా, నేపాల్, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, మలేషియా, మారిషస్, సింగపూర్, అమెరికా, న్యూజిలాండ్ దేశాల వేదికలపై తెలుగు సాహిత్యంపై ప్రసంగించాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని, అధికార భాషా సంఘం వారి భాషా పురస్కారాన్ని, శ్రీశ్రీ స్వర్ణపతకాన్ని, ముఖం జాతీయ పురస్కారాన్ని పొందిన ఆచార్య ఎస్వీ ఇటీవల కేంద్రసాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడిగా నియమింపబడ్డాడు.

ఘనంగా కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-హైదరాబాద్



పాతబస్తీ జహనుమాలోని మోంట్‌ఫోర్ట్ స్కూల్‌లో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ ముక్తాదర్ బాబా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యనందించడంలో మోంట్‌ఫోర్ట్ ముందుందన్నారు. ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు, పాటలతో ఆకట్టుకున్నారు. వివిధ నృత్యాలతో, ఆటలతో తమ ప్రతిభను చాటారు. ఇతర ప్రముఖులు రెవరెండ్ బ్రదర్ యేసు ప్రబాహరన్, డైరెక్టర్ బాయ్స్ టౌన్ ఇన్స్టిట్యూషన్స్, మోంట్‌ఫోర్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ ఎడ్వర్డ్ రాజ్, మోంట్‌ఫోర్ట్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ షౌరెడ్డి, సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ జయ బాలన్, రెవరెండ్ బ్రదర్ కురియన్, టోనీ, సీనియర్ కేథరీన్‌లు విద్యార్థులను సన్మానించారు. అనంతరం గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై సీఎం తక్షణమే స్పందించాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న టీపీటీఓ పేపర్ లీకేజీ ఘటనపై సీఎం కేసీఆర్ తక్షణమే స్పందించాలనీ, ఈ ఘటనకి బాధ్యత వహిస్తూ టీ ఎస్‌పీఎస్‌సీ చైర్మన్‌ను భర్తరఫ్ చేయాలనీ, నిరుద్యగ అభ్యర్థులకు న్యాయం చేయాలని పీడీఎస్‌యూ జాతీయ నేత ఎస్.నాగేశ్వర రావు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఓయూలో ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఓయూ లా కాలేజ్ వరకు పీడీఎస్‌యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, లా కాలేజీ అంబేడ్కర్ విగ్రహం వద్ద విద్యార్థి, నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ తీవ్రంగా విఫలం చెందినదన్నారు. పీడీఎస్‌యూ ఓయూ అధ్యక్షులు ఎన్.సుమంత్, ఓయూ ప్రధాన కార్యదర్శి కె.స్వాతి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఓయూ నాయకులు వెంకటేష్, ప్రశాంత్, సతీష్, సందీప్, సాయి, శివ, కోటి శ్రీనివాస్, ప్రసాద్, రాకేష్, హరి, మణికంఠ, సుమన్, శివ, రజనీకాంత్, నవీన్, మారుతి, పాల్గొన్నారు.



డాక్టర్ తిప్పర్తి యాదయ్యకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్

అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా తెలంగాణ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు, తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి ముషీరాబాద్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ 15 డీఎంసీగా కొనసాగుతున్న డాక్టర్ తిప్పర్తి యాదయ్య నియమితులయ్యారు. ఇటీవల చండీప డ్లో జరిగిన జాతీయ మహాసభల్లో ఆయన జాతీయ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనను బుధవారం మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘాలు, విద్యావంతుల వేదిక నేతలు సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో శాంతిస్థాపన కోసంతమ సంఘం పనిచేస్తుందన్నారు. దేశాల మధ్య యుద్ధాలు జరగకుండా శాంతి స్థాపన, అభివృద్ధి కోసం పని చేస్తున్నామన్నారు. యుద్ధం ద్వారా ఆస్తి, ప్రాణ, ధన నష్టం జరుగుతుందనీ, దానిపై ప్రపంచ దేశాల మధ్య అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనం చేయడం వల్ల యుద్ధాలు జరుగుతున్నాయన్నారు. అలాంటివి జరగకుండా శాంతి సంఘం పని చేస్తుందన్నారు. ప్రపంచమానవాళి సుఖసంతోషాల తోను తమ సంఘం కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జాతీయమహాసభలో 15 దేశాల ప్రతినిధులు, దేశంనుంచి అన్నిరాష్ట్రాల నుంచి శాంతినుఘంసభ్యులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 30న హైదరాబాద్‌లో మహాధర్నా

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బెల్లయ్య నాయక్, పొలిటికల్ సైన్స్ హెడ్ ప్రొ.ఆర్.చంద్రు నాయక్ పాల్గొన్నారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ జాతి పరిరక్షణ కోసం ఏ కార్యక్రమానికైనా ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. తమ జాతిపై జరిగే హత్యలు, లైంగిక దాడులను తీవ్రంగా ఖండిస్తూ త్వరలో దాడి చేసే వారిపై కచ్చితంగా ప్రతిదాడులకు ఉద్యమ రూపంలో అనేక కార్యక్రమాలు చేపట్టి ఎక్కడికక్కడ నిరసనలు ప్రభుత్వ తమ నీతిని ఎండగడతామన్నారు. ఈ సమావేశంలో ఈ తీర్మానాలను చేయడమైనది ప్రీతి హత్యపై ప్రభుత్వం తక్షణమే సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు తెలియజేయాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి లంబాడీల పై హత్యలు, లైంగింక దాడులు పెరుగుతున్నాయనీ, సీబీఐ డీతో సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలన్నారు. లంబాడీ జాతిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్నారు.

రోడ్డుపై బైఠాయించిన విద్యార్థి సంఘాలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలన్నారు. టీఎస్‌పీఎస్సీలో ప్రశ్న పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలనీ, టీఎస్‌సీఎస్సీని మొత్తం ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం ఎన్ని పరీక్షల పేపర్లు లీకేజీ చేశారో ఆయా పరీక్షలను మొత్తం రద్దు చేసి మళ్ళీ పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రశ్న పత్రాలు లీకేజీ చేసి అమ్ముకుంటున్న వారిని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసి ఓయూ పీఎస్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఎల్ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి విజేందర్ పవర్, ఏంఎస్‌ఫ్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుమార్, బోనాల నగేష్, నరేందర్, విజయ్ నాయక్ నిరుద్యోగ జేఏసీ నాయకులు గణేష్, కంపటి వెంకట్, శాంతి కుమార్, భీమ్ సేన్, ఫయాజ్, నవీన్, సంతోష్, మహేష్, వెంకటేష్, రాము, శివ, తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి

నవతెలంగాణ-ఓయూ

బ్రాహ్మణ అగ్రకుల సంపన్న వర్గాల ఆధిపత్య భారతదేశంలో 85 శాతం జనాభా గల బహుజనుల్లో రాజకీయ చైతన్యాన్ని రగిలించి బ్రాహ్మణవాద రాజకీయాలని తలకిందులు చేసి అంటరాని మహిళ అయినా కుమారి మాయావతిని నాలుగు సార్లు దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రి చేసి ప్రపంచ రికార్డు సాధించిన ఘనత మాన్యశ్రీ కాన్షిరాముదనీ, దేశంలో ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో బహుజనులకు రాజకీయ అధికారాన్ని సాధించే పెట్టిన మహనీయుడు కన్షీరామ్ కు భారతరత్న ఇచ్చి కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఘనంగా నివాళి అర్పించాలని దక్షిణ భారత సమితి కన్వీనర్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఓయూలోని తన కార్యాలయంలో మాన్యశ్రీ కాన్షిరాం 89వ జయంతి సందర్భంగా ఆయనకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఉద్యోగుల సమక్షంలో నివాళి అర్పించారు.



14వ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ గోకులే నగర్ కాలనీలో ఊర పోచమ్మ ఆలయంలో 14వ బ్రహ్మోత్సవాలు మూడు రోజుల నుంచి జరుగుతున్నాయి. లోక కళ్యాణం గురించి మొదటిరోజు చండీ హెూమం, రెండో రోజు ధన్వంతరి హెూమం, చివరి రోజు లక్ష్మీ హెూమం, సాయంత్రం పల్లకి సేవ, కుంకుమార్చన, పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహిస్తారు. లక్ష్మి హెూమం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమం తర్వాత అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రసాదం స్వీకరించారు. ఈ బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాదీ అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ చైర్మన్ కక్కిరేణి హరీష్, ఆలయ సభ్యులు పూజారులు నిర్వహిస్తున్నారు.

విద్యార్థికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడకి చెందిన నితీష్ నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అనేక మంది ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.



ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని ఈసీఐఎల్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌస్ కన్స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్‌లో గల డ్రైనేజీ సమస్యలను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పరిశీలించారు. మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భేతాళ బాలరాజు, రామచందర్‌గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, కుమారస్వామి, యాదగిరి, కాలనీ కమిటీ సభ్యులు రాజేశ్వర్‌రావు, సంగయ్య, రామమూర్తి, చంద్రకుమార్, కృష్ణమూర్తి, సోమాచారి, విజయకుమార్, నరసింహాచారి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కృష్ణా నగర్ కాలనీలో శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం, శ్రీవారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, కృష్ణానగర్ కాలనీ అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, మల్లా రెడ్డి, స్థానిక కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని ముగింపు రోజు కాప్రా సర్కిల్ ఆఫీస్ నందు ఆట పోటీలు - సాంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. స్వయం సహాయక సంఘ మహిళలు, ఆఫీస్ స్టాఫ్ అందరూఆట పోటీలు, పాటలు,బతుకమ్మదండియా ఆటలతో అలరించారు. సాంస్కృతిక , ఆట పోటీలలో గెలుపొందిన వారికి డిప్యూటీ కమిషనర్ ఎన్.శంకర్‌చే ప్రదానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ ఎ.ఊర్మిళ, ఆర్‌పీలు, సమాఖ్య ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-కాప్రా**



చెర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నివాసంలో శాలువాతో సత్కరించారు. ఈ.సీ నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీహెచ్.వరప్రసాద్, ఉపాధ్యక్షుడు జగ్గారాజు, సెక్రటరీ సత్తిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ వెంకట్రామయ్య, ట్రెజరర్ గోవర్ధన్, డైరెక్టర్స్ ఎం.నాగరత్నం, దుర్గారావు, లోకేశ్వరరావు, ఈశ్వరయ్య, హౌస్ బిల్లింగ్ సొసైటీ డైరెక్టర్ పద్మిని, అడ్వైజర్ సమ్మయ్య తదితరులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. **నవతెలంగాణ-కాప్రా**

చర్లపల్లిలోని గోదావరి పాలిమర్స్ కంపెనీ కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ,తమ వంతు సహాయంగా 60మంది కార్మికులకు 10 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు చొప్పున ప్రేరణ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ వారికి సీఐటీయూ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున అభినందనలు తెలియజేశారు.

నవతెలంగాణ-కాప్రా



మన్యశ్రీ కాన్షీరాం 89వ జన్మదినం సందర్భంగా చుడీ బజార్ అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ నివాళులు అర్పిస్తున్న మాదిగ బందు మిత్ర సంఘం నాయకులు, వెంకటేష్, రాములు, రాజేష్, హన్మంతు, నాగరాజు, సుమన్ కుమార్, దేవేందర్.

నవతెలంగాణ-హైదరాబాద్

నాయీ బ్రాహ్మణ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నాయీ బ్రాహ్మణ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వక్తలు అన్నారు. మంగళవారం హనుమాన్ టెక్డిలోని బీసీ సాధికారత భవన్‌లో నాయీ బ్రాహ్మణ మహిళా సంక్షేమ సంఘ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దుర్గారాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణించిన నాయీ బ్రాహ్మణ మహిళలకు మహిళా పురస్కారాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు కమింట్ సిస్టమ్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫైనాన్స్ అడ్వైజర్ అనుపమ, నాంపల్లి రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ



గ్రామస్థాయి నుంచి పట్టణ, నగరం వరకు ఎదుగుతున్న నాయీ బ్రాహ్మణ మహిళలను, యువతను, విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. మన ఐక్యతే చట్టసభల్లో అడుగు పెట్టాలా చేస్తుందని చెప్పారు. ఇంతటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వెనుక నుండి నడిపిస్తున్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి విజయలక్ష్మి, బక్తరమదస్ మ్యూసిక్ అండ్ డాన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సావిత్రి, సునీత, కాచిగూడ సిఎండబ్ల్యూ డిపార్ట్మెంట్ ఆఫీస్ సూపరింటెండెంట్ అనిత జ్యోతిర్మయి, శిరీష, శైలేజ, రాజమణి, సుమలత, భారతి, వర్ష, మాలతి, జ్యోతి, అనురాధ, అనూష, భాగ్యలక్ష్మి, బిందు ప్రియా, ఉమాదేవి, రూప, స్వప్న, కీర్తన, రేణుక, జోష్న, అడ్వొకేటే భోపాల్, జశ్వంత్, భగవాన్ దాస్, విద్యాసాగర్, రమేష్, సుద్రశన్, దుర్గ ప్రసాద్, డాక్టర్ సుశీల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యంగా కృషి

నవతెలంగాణ-అంబర్ పేట

అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాక డిజన్ పరిధిలోని సుందర్ నగర్ లోని బాసర భవన్ గల్లీలో రూ.8 లక్షలతో నూతనంగా చేపట్టిన డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శీనివాస్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక బస్తీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సుందర్ నగర్ లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు గురించి అధికారులతో స్థానిక నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్ పేట నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పన మీద పూర్తి దృష్టి సారిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రతి కాలనీ, బస్తీల్లో డ్రయినేజీ, మంచి నీటి పైప్ లైన్లు వేస్తున్నామనీ, నూతన రోడ్లు నిర్మిస్తున్నామనీ, వీధి



దీపాలు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామనీ, కలుషిత మంచి నీటి సమస్య లో ప్రెషర్ సమస్యలను పరిష్కరిస్తున్నామనీ, అనేక ఇతర పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భరత్ ముదిరాజ్, రామకృష్ణ, ఆర్కే బాబు, రెడ్డపాక రాము, అంబటి రవి, శేషు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

శ్రీనివాస హైస్కూల్‌లో పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్



నవతెలంగాణ-హైదరాబాద్

జియాగూడలోని శ్రీనివాస హైస్కూల్‌లో సావిత్రీ బాయి పూలే ఉచిత ట్యూషన్ సెంటర్‌ను పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ బాలోత్సవ కమిటీ కార్యదర్శి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ సభ్యులు ఎన్.సోమయ్య అన్నారు. స్కూల్‌లో బుధవారం ఉచిత ట్యూషన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చదువుకోవడంలో పేద విద్యార్థులు వెనక పడకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉద్దేశంతో ఈ ట్యూషన్స్‌ను నిర్వహిస్తున్నామన్నారు. బయట ట్యూటషన్స్‌కు వెళ్లలేక ఎంతో మంది పేద విద్యార్థులు మధ్యలోనే చదువును నిలిపేస్తున్నారని తెలిపారు. చదువులో వెనకపడకుండా పట్టుదలతో చదివి అనుకున్నది సాధించే విధంగా ముందుకు వెళ్లేందుకు ఈ ట్యూషన్లు ఎంతో దోహదపడుతుందని సూచించారు. ఈ ప్రాంత సమీపంలో ఉంటున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ, మంచి క్రమ శిక్షణతో ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్, జియాగూడ పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు జి.విఠల్, పి.నాగేశ్వర్, శ్రీనివాస హైస్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నర్సింహ, టీచర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ సర్కిల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోషామహల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డిడి నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, పీఓ విద్యాసాగర్, టీఎల్ఎఫ్ కో-ఆర్డినేటర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పలు సంస్కృతిక, ఆటపాటల్లో పాల్గొన్న మహిళలకు, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎన్జీవో జనని ఫౌడేషన్ మల్లేష్, ఎస్ఎల్ఎఫ్స్, ఓబీస్ సభ్యులు శానిటేషన్ విభాగం వర్కర్లు, మహిళలను శాలువాలతో సత్కరించారు.



'మహిళలు అని రంగాల్లో రాణించాలి'



నవతెలంగాణ-అంబర్‌పేట

మహిళలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ గద్వాల జిల్లా ఇన్చార్జి బి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్ఫూర్తి భవన్ వెల్ఫేర్ అసోసియేషన్ మధు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లాభపడాలన్నారు. స్ఫూర్తి భవన్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళల కోసం అనేక రకాలుగా కృషి చేస్తున్నట్లు ఆ సంస్థను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వప్న, సునీత, శిరీష, లక్ష్మి, కవిత, ప్రశాంతి, సునీల్, మోహన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్‌కు మాస్క్ పెట్టిన వ్యక్తి పై కేసు

నవతెలంగాణ-హయత్ నగర్

మోటారు వాహనాల చట్ట ప్రకారం ప్రతీ వాహన దారుడు తన వాహనాల నెంబర్ ప్లేట్ లు స్పష్టంగా కనిపించేలా ఉండాలని లేని యెడల అట్టి వాహన దారులపై కేసులు నమోదు అవుతాయని హెచ్చరిస్తున్నా వారిలో మార్పు రావడం లేదని పోలీసులు చెబుతున్నారు. బుధవారం ఎల్ బి నగర్ చౌరస్తా వద్ద ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి వాహనాల తనిఖీలు చేస్తుండగా హయత్‌నగర్ కు చెందిన బోనాల సాయి కుమార్ అనే వ్యక్తి తన టీ ఎస్ 24జీ6148గల వాహనానికి నెంబర్ ప్లేట్‌కు మాస్క్ అడ్డంగా పెట్టి పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శంకర్ తెలిపారు.

గాన సభ సహకారంతో వివాహ వేడుక

నవతెలంగాణ-కల్చరల్

పేదలకు వివాహ వేడుకలకు ఉచితంగా కళ్యాణ వేదిక ను అన్ని ఏర్పాట్లతో అందించే ప్రాతిపదికలో భాగంగా బుధవారం తొలి సారిగా ఒక జంట ఈ సహకారాన్ని వినియోగించుకున్నారు. నూతన వధూవరులకు స్వర్ణ మంగళ సూత్రం , వెండి కాలి మెట్టెలు దాతలు ద్వారా గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అందజేశారు. వివాహ భోజనాలు గాన సభ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. పలువురు ప్రముఖులు హాజరై ఆశీస్సులు అందించారు. వధువు తల్లిదండ్రులు గాన సభ అందించిన సహకారం కు ఆనందం వ్యక్తం చేశారు

కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా రామచంద్రరావు

నవతెలంగాణ - సరూర్ నగర్



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్కే పురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీకి చెందిన రామచంద్రరావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సౌత్ జోనల్ బోర్డ్ అధ్యక్షురాలు జ్యోతిర్మయి వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం కషి చేస్తానని తెలిపారు. సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘనకు ఎవరైనా గురైతే తమను సంప్రదిస్తే తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతకు తగిన న్యాయం చేస్తానని, తన నియామకాన్ని సహకరించిన జ్యోతిర్మయికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంతోష్ నగర్

కాన్షీరామ్ జయంతి వేడుకలు మలక్‌పేట నియోజకవర్గ పరిధిలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారు వెనుకబడిన వర్గాల వారు ఎలా రాజ్యాన్ని కైవసం చేసుకోవాలో దారి చూపిన వారు కాన్షీరాం అన్నారు. అట్టడుగు వర్గంలో పుట్టిన కుమారి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత వారికే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చౌహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానంద్, అధికార ప్రతినిధి అరుణ క్వీన్, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి అనుకూల రమేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చాట్ల చిరంజీవి, మలక్‌పేట్ నియోజకవర్గ అధ్యక్షులు ఆడపు లక్ష్మణ్, నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తుందని జల్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు లక్ష్మినారాయణ, శంకర్,శ్రీధర్ గౌడ్ లు అన్నారు.బుధవారం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

వయోవృద్ధులు సంక్షేమ చట్టాన్ని అమలు పర్చటమే ధ్యేయం

- రాచకొండ క్రైమ్ డీసీపీ మధుకర్ స్వామి

నవతెలంగాణ-వనస్థలిపురం



తల్లిదండ్రులు, వయవృద్ధులు పోషణ సంక్షేమ చట్టం 2017 అమ్మల పరచడంతో పాటు పోలీస్ శాఖ సహకారం పొందుటకు ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో రాచకొండ సీపీ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులో భాగంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్ సీఐ కాలనీలో బుధవారం సీనియర్ సిటిజన్ భవన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాచకొండ క్రైమ్ డీసీపీ మధుకర్ స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ కి పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, 2017 చట్టాన్ని అమలుపరచుటకు పోలీస్ శాఖ సహకారం పొందుటకై ఆ ప్రాంత పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని కోరారు. చట్టంలో లోసుగుని చూసుకుని వయోవృద్ధుల్ని మోసం చేసే నిందితులకు 2017 చట్టం సరైన సమాధానం చెబుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సీఐ కోల సత్యనారాయణ, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ ఇంచార్జ్ ప్రతాపరెడ్డి, జనరల్ సెక్రెటరీ నరసింహారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రావు, యాదగిరి రెడ్డి,హరినాథ్ బాబు, నారాయణరావు, జి ఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించండి



నవతెలంగాణ-మీర్‌పేట్

సిర్లహిల్స్ కాలనీలోని నెలకొన్న డ్రయినేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీ మహిళలు మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు, కంటేస్టేడ్ కార్పొరేటర్ పద్మశ్రీ మాట్లాడుతూ 27వ డివిజన్ సిర్లహిల్స్ కాలనీ పోచమ్మ ఆలయం దగ్గర చాలా రోజుల నుంచి డ్రయినేజీ పైపులు పగిలి ఇండ్ల ముందు రోడ్డుపై పారుతుందని తెలిపారు. దాంతో డ్రయినేజీ కంపు వాసనకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మ్యాన్ హెూల్స్ నిండి మురుగు నీరు ఇండ్లలోని మంచినీటి సంపులలోకి వస్తున్నాయన్నారు. వెంటనే మరమ్మతుల పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.కాలనీవాసులు ధనలక్ష్మి, యాదమ్మ, మానస, గంగా తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజ్, అదానీ స్కాం ఉదంతంపై కాంగ్రెస్ నిరసన

నవతెలంగాణ-బడంగ్‌పేట్



పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజ్, ఆదాని స్కాం ఉదంతంపై బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్మేటి అమరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని, వారి భవిష్యత్తును నాశనం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. అలాగే ఆదాని స్కాంకు సహకరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ప్రజలు గద్దె దింపాలన్నారు. ప్రధాని మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జల్ పల్లి మున్సిపాలిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్, అబుబిన్ అలీ, సల్మాన్, ప్రేమ్, విజయ్, వెంకటేష్, మహేందర్, రాజేష్, శ్రీను, బలవంత్, ప్రవీణ్, అనిల్, ప్రసాద్, కిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రంజాన్ మాసంలో సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-బడంగ్‌పేట్



ముస్లిం, మైనార్టీలకు ఎంతో పవిత్రమైన పండుగ రంజాన్ పండుగని ఈ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వసంతకు 21వ వార్డు కౌన్సిలర్ షేక్ పమిదా అఫ్జల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం, మైనార్టీ సోదరులకు కాలనీల్లో, మజీద్‌ల వద్ద ఎలాంటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా కాలనీల్లో డ్రయినేజీలు,రోడు శుభ్రం చేయించాలని, అదేవిధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 21వ వార్డు అధ్యక్షులు హుసేన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో పాల్గొన్న మంజుల రెడ్డి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, మోడీ దేశ సంపదలను అదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారని ఆరోపిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తలపెట్టిన చలో రాజభవన్ కార్యక్రమానికి కాంగ్రెస్ నాగోల్ డివిజన్ ఇన్‌చార్జి మంజుల రెడ్డి పాల్గొని నిరసన తెలియజేశారు.

నవతెలంగాణ-నాగోల్

సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదని ఏఐటియూసీ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం బాలాపూర్ మండలం జల్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మికులు ఏఐటీయూసీ సంఘంలో చేరడం జరిగిందన్నారు. జల్‌పల్లి మున్సిపాల్టీ నూతనంగా మున్సిపల్ కార్మకుల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు డి. గణేష్, ఉపాధ్యక్షులుగా బాలకష్ణ, అరుణ, దానమ్మ ,ప్రధాన కార్యదర్శిగా కాల్వ శంకర్ , సహాయ కార్యదర్శిగా నరేందర్, ప్రవీణ్, శాంతమ్మ లలిత, కోశాధికారిగా కిరణ్, కమిటీ సభ్యులు చంద్రయ్య , ప్రేమ్ కుమార్, రమేష్, భూదేవి, సంధ్య లక్ష్మమ్మ, హేమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయటంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కషి చేస్తానని నూతన అధ్యక్షులు గణేష్ తెలిపారు. కార్మికులు తదితరులు ఉన్నారు.

రాజ్‌భవన్ ముట్టడికి తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఛలో రాజ్ భవన్ ముట్టడికి మహేశ్వరం నియోజకవర్గం నుంయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రామకష్ణాపురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, కాంగ్రెస్ సరూర్ నగర్ డివిజన్ అధ్యక్షులు చిక్కుళ్ళ శివ ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్, తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్,ఎన్ ఎస్ యూ ఐ శివ, కళ్యాణ్ యాదవ్, ప్రేమ్ నాయక్, పగడాల శ్రీశైలం, పెద్దవూర సైదులు, ఇస్మాయిల్, నగేష్ నేత, అనుదీప్, శ్రవణ్ కురుమ, టైగర్ శివ, మంజునాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అసోసియేషన్ సర్కిల్ సెక్రటరీగా మహేష్

నవతెలంగాణ-సరూర్‌నగర్



ఆల్ ఇండియా రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ సెక్రటరీగా మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని వాసవి ఆడిటోరియంలో సర్కిల్ మొదటి కాన్ఫరెన్స్ కార్యక్ర మంలో ప్రతినిధుల బందం మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మనికి సర్కిల్ అధ్యక్షుడు ఎన్.కోటేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. జనరల్ సెక్రటరీ ప్రహ్లాద్ రాయ్, జాయింట్ సీసీఏ తెలంగాణ సంపర్, డీజీఎం హెచ్ఆర్ బీఎస్ఎన్ఎల్ సుభాష్, సుధాకర్ రావు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా పెన్షన్ సవరణ చేపడతామని అన్నారు. సమస్యల పరిష్కారానికి అందరం ఏకికతమై పోరాడుదాం అన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని అన్నారు. అనంతరం సర్కిల్ అధ్యక్షుడిగా ఎన్.కోటేశ్వరరావు, సర్కిల్ సెక్రటరీగా కాం.ఎస్.మహేష్, సర్కిల్ కోశాధికారిగా కాం.వి.లక్ష్మయ్యను ప్రతినిధి మండలి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కె. జైరామ్, కె. దక్షిణామూర్తి, వెంకట్రావు, మహేష్, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్పొరేటర్ అజయ్ యాదవ్ వివాహం



నవతెలంగాణ-బోడుప్పల్

టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కోఅర్డినేటర్ తోటకూర వజ్రెష్ యాదవ్ కుమారుడు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, స్పందనల వివాహం శంషాబాద్ లోని క్లాసిక్ కన్వెన్షన్‌లో బుధవారం వైభవంగా జరిగింది. రాష్ట్ర మంత్రులు, తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి లతో పాటు పలువురు మం త్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కేంద్ర మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మున్సిపల్ మేయర్లు, చైర్మెన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఆర్జేడీకి సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, కోశాధికారి ప్రేమ్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెరోస్, ఈసీ ముజాహిద్ వారి కార్యవర్గంతో పాటు ఫోరం సెక్రటరీ చారి ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు హైదరాబాద్ ఆర్జేడీ విజయలక్ష్మికి మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనురాధ, విజయలక్ష్మి, సుగుణ రెడ్డి, అర్చన, అజ్మత్, అరుణ, కుమారి లావణ్య, మంజు, రేణుక, కౌసర్, గిరిజ, హేమావతి, సుదేష్ణ, శివజ్యోతి రెడ్డి, కుమారి గౌసియా, చైతన్య, మహిళా నాయకులు, ప్రైమరీ సభ్యులు, సతీష్, విలియం రమేష్, సూర్య బషీర్, సూర్య ప్రకాష్ పరమేష్ పాల్గొన్నారు.

కాకతీయ రాజుల కీర్తికి గోన బుద్ధ రెడ్డి దోహదం



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు సాహిత్యం ప్రభావిస్తున్న కాకతీయ రాజుల కాలంలో గోన బుద్ధ రెడ్డి రచనలు దోహదం చేశాయని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ అన్నారు. శ్రీత్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో భాగంగా గోన బుద్ధరెడ్డి సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయాచితం శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ రంగనాథ రామాయణం కావ్య రచనపై సందేహాలు ఉన్నప్పటికీ గోన బుద్ధరెడ్డి కతికర్తగా సాహితీ పండితులు నిర్ధారించారని అన్నారు. రంగనాథ రామాయణం జానపద శైలిలో పాటలు, దేశీయత ప్రధాన్యంగా ఉంటుందని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పైసాహితీవేత్త డాక్టర్ ముక్తేవి భారతి, గాన సభ సంయుక్త కార్యదర్శి చక్ర పాణి, ప్రసాద్, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎమ్ శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు వి.జగన్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు

అదానీ కంపెనీలలో అవకతవకలపై వెంటనే విచారణ జరిపించాలి

కూకట్‌పల్లి పీసీసీ సభ్యులు వెంగల్‌రావు

నవతెలంగాణ - కూకట్‌పల్లి



ఎల్ఐసి, ఎస్‌బిఐ సంస్థలును నిర్వీర్యం చేస్తూ, ప్రజా ధనాన్ని కేంద్రంలోని మోడీ సారధ్యం లోని బిజెపి ప్రభుత్వం తన మిత్రులు అదానీకి దోచిపెట్టి, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న తీరుకు నిరసనగా,అదానీ కంపెనీలలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ, బుధవారం టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. టీపీసీసీ ఆదేశానుసారం పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగల్ రావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నాయకులు,కార్యకర్తలతో పాటు కలసి ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్, టీపీసీసీ డెలిగేట్ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు , బి బ్లాక్ అధ్యక్షులు గోపి శెట్టి రాఘవేందర్, ఎన్ ఎస్ యు ఐ స్టేట్ జెనరల్ సెక్రెటరీ సయీద్ మిస్బా, శామ్యూల్, యడగిరి, సుధాకర్ రెడ్డి, సతీష్ గౌడ్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, గణేష్, సమీ, గోవింద్ గౌడ్, గురుమూర్తి, పల్లవ వేణు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ అభివృద్ధి లక్ష్యంగా ఆస్థి పన్ను వసూలు తప్పనిసరి

దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ

నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గంలో దుండిగల్ మునిసిపాలిటీ మరింత అభివృద్ధి కోసం ప్రజలందరూ తమకు తాముగా పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ తెలిపారు. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే. సత్యనారాయణ ఆధ్వర్యం లో బుధవారం మున్సిపల్ ఆఫీస్‌లో బిల్ కలెక్టర్స్‌తో మున్సిపల్ పన్నుల వసూళ్లపై సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 100% ఆస్తి పన్ను వసూలు చేయటమే లక్ష్యంగా



అందరూ పనిచేయాలని సుచించినారు, బిల్ కలెక్టర్స్ అందరూ మార్చి 31 వరకు ఉదయం 7.00 గంటల వరకు టాక్స్ కలెక్షన్‌లో వుండాలని ఆదేశాలు చేశారు. ప్రతి బిల్ కలెక్టర్ బ్లాక్‌కి ఒక రెవిన్యూ కలెక్షన్ టీం ను నియమించారు. ఈ టీం బకాయి వున్నవారి వవరాల ప్రకారం వారి వద్దకు వెళ్లి ఆస్తి పన్ను వాసులు చేయాలి, ఎక్కువ బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుంది, అదేవిధంగా అన్ని వార్డులలో ఆటోలతో అనౌన్స్‌మెంట్ చేస్తు న్నారు. ప్రతి మంగళవారం, గురువారం, ఆదివారం రోజులలో రెవిన్యూ మేళా నిర్వహించి, ఈ రెవిన్యూ మేళాలలో వచ్చిన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సుచించారు.

మున్సిపల్ పరిధిలోని బిజినెస్ చేసే అన్ని షాప్‌లు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్ తీసుకునే విధంగా బిల్ కలెక్టర్లు తప్పనిసరిగా తెసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ బి.శ్రీహరి రాజు, బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశీర్వాదమే శ్రీరామరక్ష

శ్రీ చైతన్య పాఠశాలలో తల్లిదండ్రుల పూజోత్సవం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సృష్టిలో తల్లిదండ్రుల ప్రేమ ఎంతో గొప్పదని వారి ఆశీర్వాదమే శ్రీరామరక్ష అని, అప్పుడే విద్యార్థులు ఉన్నతులుగా ఎదుగుతారని చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ఏ జి.ఎం.శివరామకృష్ణ అన్నారు. బుధవారం చింతల్ డివిజన్‌లో గల శ్రీ చైతన్య పాఠశాల క్యాంపస్ లో తల్లిదండ్రుల దీవెన (పూజోత్సవం) కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఆర్ఐ పద్మజ, ప్రిన్సిపాల్ బోయపాటి భార్గవి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదే వోభవ, అన్న నానుడిని విద్యార్థులు సాకారం చేసుకో వాలని ఆ విధంగా ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రుల ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ విద్యార్థులు ప్రేమ, త్యాగం, సంబంధ బాంధవ్యాలు, కుటుంబ ప్రాముఖ్యత వంటి గొప్ప గుణగుణాలను తెలిపే నృత్య



ప్రదర్శనలు చూపరులను ఆకర్షించాయి. లైఫ్ స్కిల్స్ డెసిషన్ మేకింగ్‌లతోపాటు ఎలా అభివృద్ధి చెందాలో



పలు సూచనలు తెలియజేశారు. అనంతరం తల్లిదండ్రులను వారి పిల్లలు (విద్యార్థులు) పాదాభివందనం చేస్తూ పూలతో పూజించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ మురళీకృష్ణ, అకడమిక్ డీన్ ప్రసాద్, సి-బ్యాచ్ ఇంచార్జి రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిసి ఆశీర్వదించారు.

ప్రజాస్తి కాపాడాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-దుండిగల్



కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్, 18వ డివిజన్, రేణుక ఎల్లమ్మ కాలనీ నందు పార్కు షాపింగ్ కాంప్లెక్స్ స్థలం ఆక్రమణ అక్రమ నిర్మాణం పై కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలిసి బీజేపీ పూర్తి ఆధారాలతో బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు/ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి సుధాకర్ రెడ్డి, నరోత్తరెడ్డి మాట్లాడుతూ లేఔట్ ప్రకారం పార్కు షాపింగ్ కాంప్లెక్స్ స్థలం అక్రమంగా ఆక్రమించుకొని కోర్టు పరిధిలో సమస్య ఉన్న అనుమతులు లేకుండా నిర్మాణం తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి ఆక్రమిస్తున్నారని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కాపాడాలని వివిధ అంశాలని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనుమతులు లేకుండా కాంపౌండ్ వాల్, షెడ్ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకుపోవోవడం కాకుండా, ఆక్రమణ, అక్రమ నిర్మాణదారునికి వత్తాసు పలుకుతున్నారని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఇప్పటికైనా అడిషనల్ కలెక్టర్ చట్టపరంగా చర్యలు మూడు రోజుల్లో తీసుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ ,సెక్రెటరీ అరుణ్ రావు, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి ,ఓబీసీ మోర్చా నాయకులు కుమార్ గౌడ్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరోత్తం రెడ్డి, రఘు నరేంద్ర కుమార్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాఫ్ డే స్కూళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



హాఫ్ డే స్కూల్ ప్రారంభమైన మొదటి రోజు సందర్భంగా సూరా రం కాలనీలో గల ఉన్నత పాఠశా లను ఆకస్మికంగా వెళ్లె పరిశీలిం చిన స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి. పారిశుద్ధ్య సిబ్బందిని పిలిపించి ప్రతిరోజు ఉదయమే పాఠశాల ఆవరణలో చెత్తాచెదా రాలను శుభ్రం చేయాలని వారికి సూచించారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల గదులను పరిశీలించారు. తర్వాత విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి మధ్యాహ్న భోజనాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. ఇలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, కష్టపడి చదువుతూనే మంచి భవిష్యత్ , అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ , మహిళా అధ్యక్షురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, ప్రభాకర్, ఉపాధ్యాయులు బృందం, స్థానిక మహిళలు కార్పొరేటర్ వెంట ఉన్నారు.

అభివృద్ధి పనులలో జాప్యం వహించకుండ వేగవంతంగా పూర్తి చేయాలి

మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనులలో జాప్యం వహించకుండ వేగవంతంగా పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని 15వ ఫేజ్ కాలనీ, హబీబ్ నగర్, కేపీహెచ్బీ కాలనీ బతుకమ్మ కుంట పార్కు పనులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇటీవల ప్రారంభించిన పార్కు పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ఎఈ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్కులను సుందరంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవ, సుశీల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కంతం కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శామీర్‌పేట



శామీర్‌పేట మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంతం కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మంత్రి మలా రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో పార్టీ శ్రేణులతో కలిసి కేకు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు